بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 7 సంచిక : 24

వార్షిక చందా 575/-రూ॥

16 జూన్ 2022 క్రీ, శ. 15 జుల్ ఖాయిదహ్ 1443 హి,ఖ. 16 ఏహ్సాన్ 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَنْذِرْ بِهِ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْ يُّحْشَرُوْٓا اِلٰى رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِّنْ دُوْنِهٖ وَلِيٌّ وَّلَا شَفِيْعٌ لَّعَلَّهُمْ يَتَّقُوْنَ ۝

**అనువాదం:** తమ ప్రభువు వైపునకు ఏకము చేయబడుదురని భయపడు వారికి దీని (ఖుర్ఆన్ ) ద్వారా నీవు భయపెట్టుము. దీని (ఖుర్ఆన్)కి తప్ప వారికి సంరక్షకుడు గాని, మధ్యవర్తిగాని ఎవడుండడు. వారు అల్లాహ్ ధర్మమును అనుసరించుటకు (భయపెట్టుము).

**(అన్ఆమ్: 52).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**అల్లాహ్ తాలా యొక్క అవతారపురుషులను, దైవ జనులను వ్యతిరేకించడం, వారిని బాధించడం వంటివి ఎన్నడు మంచి ఫలితాలను ఇవ్వవు.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-**

ఒక ధర్మబద్ధమైన విషయమేమనగా, ఒక వ్యక్తి మరొక వ్యక్తిని తాను తన పిల్లలను ప్రేమించినంతగా ప్రేమించు చున్నచో ఒక మూడవ వ్యక్తి వచ్చి అంతగా ప్రేమించబడుతున్న వ్యక్తిని నీవు చనిపోతే బాగుటుంది లేదా మనస్సును బాధించు నట్టి అలాంటి మాటలను పలుకుచున్నచో, అతని బాధిస్తున్నచో అట్టి మూడవ వ్యక్తి పట్ల మొదటి వ్యక్తి ఎలా హర్షంను వ్యక్తపర్చ గలడు. తన పిల్లలను శపించునట్టి వ్యక్తిని, లేదా సూటిపోటి మాటలతో హింసించునట్టి వ్యక్తిని ఒక తండ్రి ఎలా ప్రేమించ గలడు?. అదే విధముగా దైవ జనులు కూడ దేవుని పిల్లలను పోలినవారై ఉంటారు. ఎందుకనగా వారు శారీరక ఎదుగుదలకు కావలసిన చొక్కాను విడిచివేసి, అల్లాహ్ తాలా యొక్క కరుణా ప్రదమైన ఒడిలో పోషించబడుతారు. అతడే వారి పర్యవేక్షకుడు, సంరక్షకుడు. వారికోసం పౌరుషాన్ని ప్రదర్శి స్తుంటాడు. ఎప్పుడైన ఏ వ్యక్తి అయినా (ఆ వ్యక్తి ఎలాంటి నమాజ్లు సల్పేవాడైనా, ఉపవాసాలను పాటించువాడైనా) వారిని వ్యతిరేకించినచో, వారికి బాధను కల్గించినచో అల్లాహ్ తాలా పౌరుషం ఉప్పొంగిపోతుంది. వారిని వ్యతిరేకించే వారిపై తన ప్రకోపాన్ని చూపిస్తాడు. ఎందుకనగా ఆ వ్యక్తి తన అభిమానిని బాధించాలని చూశాడు. ఆ సమయంలో అతని నమాజ్ పనికి రాదు. అతని ఉపవాసాలు పనికి రావు. ఎందుకనగా నమాజ్లు మరియు ఉపవాసాల ద్వారానే ఆ దైవాన్ని సంతృప్తి పర్చవలసి ఉంటుంది. కాని అతడు మరొక చర్యతో అతన్ని కోపోద్రీకుడిని చేశాడు. అలాంటప్పుడు దేవుని ప్రకోపం దూరం కానంత వరకు అతనికి దైవప్రీతి ఎందుకు లభిస్తుంది. కాని ఆ అజ్ఞానుడికి ప్రకోపానికి గురి చేయునట్టి పనులను గూర్చి అవగాహన ఉండదు. పైగా తన నమాజ్లు మరియు ఉపవాసాల వలన అతనిలో గర్వం మరియు పొగరు ఉత్పన్నమవుతాయి. ఫలితముగా దేవుని ప్రకోపం రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ క్రమంలో అతడు దేవుని ప్రీతిని పొందడానికి బదులుగా ప్రతిరోజు అల్లాహ్ తాలా నుండి దూరమవుతూ ఉంటాడు. అలా చివరికి దైవ ఆస్థానం నుండి పూర్తిగా దూరమైపోతాడు. అందుకు భిన్నముగా ఏ వ్యక్తి అయితే పూర్తిగా తనను తాను అర్పించుకుంటాడో మరియు దేవుని సన్నిధిలో మోకరిల్లుతూ ఉంటాడో అతడు దేవుని ఒడిలో సంరక్షణ పొందుతుంటాడు. దేవుని కరుణ కూడ అట్టి వ్యక్తిని కప్పిపెట్టుతుంది. ఫలితముగా ఆ వ్యక్తి మాట్లాడడం దేవుడు మాట్లాడడంగా, ఆ వ్యక్తి మిత్రుడు దేవుని మిత్రుడిగా, ఆ వ్యక్తి శత్రుడు దేవుని శత్రువుగా పరిగణింపబడుతాడు. కావున ఒక వ్యక్తి ఒకవైపు దేవునికి శత్రువుగా ఉంటూ మరోవైపు ఎలా సంపూర్ణ విశ్వాసుడు కాగలడు. ఈ విధముగానే అతని విశ్వాసం వ్యర్థమైపోతుంది. అది అతనిని దేవుని ప్రకోపాన్ని పొందిన వారిలో చేర్చుతుంది. కావున అల్లాహ్ తాలా యొక్క అవతారపురుషులను, దైవ జనులను వ్యతిరేకించడం, వారిని బాధించడం వంటివి ఎన్నడు మంచి ఫలితాలను ఇవ్వవు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 314, ప్రచురణ 20181, ఖాదియాన్).

అల్లాహ్ తాలా ప్రతి శతాబ్ధము ప్రారంభములో ఒక సంస్కర్తను ఈ సమాజం కోసం అవతరింప జేయును. ఆ సంస్కర్త ఆ సమాజం వారి కోసం వారి ధర్మాన్ని పునరుద్ధరించును.

అల్లాహ్ తాలా ప్రతి శతాబ్ధము ప్రారంభములో ఒక సంస్కర్తను ఈ సమాజం కోసం అవతరింప జేయును. ఆ సంస్కర్త ఆ సమాజం వారి కోసం వారి ధర్మాన్ని పునరుద్ధరించును. కాని ఈ శతాబ్ధము ప్రారంభమై 24 సంవత్సరములు గడిచినవి. హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్యము అసత్యము కాదు. ఒకవేళ ఈ హదీసు సత్యమైనదే అయినచో గత 12 శాతాబ్ధాలలో అవతరించిన సంస్కర్తలన నామములు తెలుపమని ప్రశ్నించినచో అందుకు సమాధానం ఏమిటనగా, ఈ హదీసు ఈ సమాజపు పండితుల దృష్టిలో చాలా కాలంగా విశ్వాసవంతమైన హదీసుగానే కొనసాగుతూ వస్తున్నది. ఒకవేళ నేడు నేను వాగ్దానము చేసిన పిదప ఈ హదీసును అనుమానిస్తూ ప్రక్కకు పెట్టుచున్నచో కొందరు పేరుగాంచిన హదీసు విద్వాంసులు తమ తమ కాలాను కూలంగా తమను తాము సంస్కర్తగా ప్రకటించుకోవడం, మరి కొందరు ఏకంగా కొందరిని సంస్కర్తగా నిలబెట్టుటకు ప్రయత్నించినది సత్యం కాదా?. ఒకవేళ ఈ హదీసు సత్యవంతమైనది కానిచో మరి ఆ పండితులందరు న్యాసమును పాటించలేదు కదా!. అంతేగాకా సంస్కర్తలందరి పేర్లను గుర్తు పెట్టుకోవడం నా బాధ్యత కాదు కదా!. ఈ విధమైన వివేకం కేవలం అల్లాహ్ తాలాకే ప్రత్యేకమైనది. మేము సర్వజ్ఞానులమని ఎక్కడ వాగ్దానం చేయలేదు. కాని దేవుడు అనుమతించినంత వరకు నేను వాగ్దానములు చేసాను. ఇదియే గాకా ఈ సమాజంలో అధికులు ప్రపంచములోని నలుమూలలలో విస్తరించినారు. దేవుడు అందుకే ఒక శతాబ్ధము ఒక ప్రాంతములో సంస్కర్తను అవతరింప జేయగా మరో శతాబ్ధములో మరో ప్రాంతములో అవతరింపజేసెను. దేవుని కార్యములను గూర్చి ఎవరికి పూర్తి జ్ఞానం ఉండును. ఎవరి అతని రహస్యములను గూర్చి తెలుసుకోగలరు. (12వ పేజిలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**(1968)** వహబ్ బిన్ అబ్దుల్లాహ్ సవాయి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ సల్మాన్ రజి మరియు హజ్రత్ అబూదర్దా రజిలను పరస్పరం సోదరులను చేశారు. హజ్రత్ సల్మాన్ రజి హజ్రత్ అబూదర్దా రజిను కలవడానికి వెళ్లారు. ఆ క్రమంలో వారు రజి హజ్రత్ ఉమ్మే దర్దా మురికిపట్టిన దుస్తువులను ధరించి ఉండడాన్ని చూశారు. కావున మీరు ఇలా ఉండడానికి గల కారణ మేమిటి? అని వారిని వీరు రజి అడిగారు. అందుకు వారు మీ సోదరుడైన అబూ దర్ధాకు ప్రాపంచికత పట్ల ఎలాంటి ఆసక్తి లేదు అని అన్నారు. అంతలోనే హజ్రత్ అబూదర్దా రజి అక్కడి వచ్చారు. ఆపై వారు హజ్రత్ సల్మాన్ రజి కొరకు భోజన ఏర్పాట్లు చేసి, మీరు తినండి. నేను ఉపవాసం ఉన్నాను అని అన్నారు. అందుకు హజ్రత్ సల్మాన్ రజి మీరు తిననంత వరకు నేను కూడ తినను అని సమాధానం ఇచ్చారు. (వహబ్ ఇలా తెలిపారు) అప్పుడు హజ్రత్ అబూదర్దా రజి భోజనం చేశారు. రాత్రివేళ నిద్రించారు. అంతలోనే హజ్రత్ అబూ దర్దా రజి నమాజ్ చేయడం ప్రారంభించారు. అందుకు (హజ్రత్ సల్మాన్ రజి) పడుకోండి అని అన్నారు. అప్పుడు వారు పడుకున్నారు. కొంత సమయం తరువాత మళ్ళీ నమాజ్ చదవడం ప్రారంభించారు. అందుకు పడుకోండి అని మళ్ళీ అన్నారు. రాత్రి చివరి ఘడియలు ప్రారంభం కాగానే హజ్రత్ సల్మాన్ రజి వారితో ఇప్పుడు మేల్కొండి అని పిలువగా వారు మేల్కొన్నారు.అప్పుడు ఇరువురు నమాజ్ సల్పినారు. ఆ తరువాత హజ్రత్ సల్మాన్ రజి వారితో ఇలా అన్నారు. నీపై నీ దేవుని హక్కు ఉన్నది. అదే విధముగా నీ శరీరానికి నీపై హక్కు ఉన్నది. నీ భార్యపిల్లలకు నీపై హక్కు ఉన్నది. కావున ప్రతి హక్కుదారుడి హక్కును చెల్లించవలెను. హజ్రత్ అబూ దర్దారజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినదంతయు హుజూర్ (స)కు వినిపించారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సల్మాన్ రజి చెప్పింది నిజమే అని అన్నారు.

**(సహి బుఖారి, సంపుటి 3, కితాబుస్సౌమ్, ప్రచురణ 2008, ఖాదియాన్).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రస్తుతం మనం రమజాన్ మాసం నుండి ప్రయాణిస్తున్నాము. సుమారు ఇరవై రోజులు పూర్తి అయ్యినాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విశ్వాసులందరు ఈ మాసంలో ఈ మాసం నుండి ఎక్కువగా ప్రయోజనాలను పొందడానికి ప్రయత్నిస్తుంటారు. అల్లాహ్ తాలా ఉపవాసాలను విధిగావించు ఆదేశంలోని ఆరంభంలోనే ఉపవాస లక్ష్యమును ప్రస్తావించాడు. ఈ ఉపవాసాలు మీరు నిష్టాపరతను అవలంభించడం కోసమే విధిగావించబడ్డాయి.

మన ప్రార్థనలు, మన ఉపవాసాలు, మన ఖుర్ఆన్ పారాయణం ఒకవేళ మనలో మార్పును తీసుకరానిచో, ఉపవాసాల ముఖ్యోద్దేశమైన నిష్టాపరతను సాధించడానికి ప్రయత్నించనిచో మనం మన ఉపవాసాల లక్ష్యాన్ని సాధించలేదని అర్థం చేసుకోవాలి.

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో తఖ్వా అనే పదం చాలా సార్లు వచ్చింది. (100కంటే ఎక్కువ సార్లు వచ్చింది) మొదటి పదాన్ని జోడించి దాని అర్థంను చెప్పడం జరుగుతుంది. ఇక్కడ మఆ అనే పదం వచ్చింది. అనగా ఎవరైతే దేవునికి ప్రాధాన్యత నిస్తారో వారికే దేవుడు కూడ ప్రాధాన్యతను ఇస్తాడు. ప్రపంచంలో అన్ని రకాల అవమానాల నుండి కాపాడుతాడు.

ఇస్లాం యొక్క మహత్యం నిష్టాపరతయే. దీని ద్వారా దైవ సాన్నిహిత్యం లభిస్తుంది. దీని ద్వారానే దేవదూతలు కూడ మాట్లాడుతారు. దేవుడు కూడ శుభవార్తలను అందిస్తాడు. మేము ఇలాంటివి బోధించము. ఎందుకనగా ఇస్లాం బోధనలకు ఇవి విరుద్ధం. పవిత్ర ఖుర్ఆన్ కులూ మినత్తైయ్యిబాతి " అనగా పరిశుభ్రమైన వాటిని భుజించండి "అని బోధిస్తుంది.

మీ మార్గాలన్నియు మిమ్ములను సత్కార్యముల వైపు నడిపించు మార్గములై ఉండును. మీ శక్తి సామర్థ్యములు కూడ మీతో సత్కార్యములను చేయించును. మీలో ఆలోచనలు మరియు ఊహలు కూడ పుణ్య కార్యములకు చెందినవై ఉంటాయి. చెడు ఆలోచనలు చెరిపివేయబడుతాయి. ఇలాంటి సమాజం ఏర్పడినచో నిశ్చయముగా అది నిష్టాపరతతో వ్యవహరించు వారి సమాజమే అనబడుతుంది.

వివిధ కోణాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు చేసిన ఉపదేశాలలో కొన్నింటిని నేను మీ ముందు ప్రవేశపెట్టాను. తద్వారా మనకు నిష్టాపరత యొక్క అర్థం, దాని నిగూఢ పరిజ్ఞానం తెలుస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మనం వారి జమాఅత్‌లో చేరినందున నిజమైన నిష్టాపరత స్ఫూర్తి అర్థం చేసుకొని అందుకు అనుగుణముగా నడుచుకొను వారముకావలెను. రమజాన్ మాసపు మిగిలిన రోజులలో సాధ్యమైనంత వరకు నిష్టాపరత వాస్తవికతను అర్థం చేసుకుంట, దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహాన్ని ప్రసాదించుగాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 ఏప్రిల్ 2022, (22 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ప్రస్తుతం మనం రమజాన్ మాసం నుండి ప్రయాణిస్తున్నాము. సుమారు ఇరవై రోజులు పూర్తి అయ్యినాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విశ్వాసులందరు ఈ మాసంలో ఈ మాసం నుండి ఎక్కువగా ప్రయోజనాలను పొందడానికి ప్రయత్నిస్తుంటారు. అల్లాహ్ తాలా ఉపవాసాలను విధిగావించు ఆదేశంలోని ఆరంభంలోనే ఉపవాస లక్ష్యమును ప్రస్తావించాడు. ఈ ఉపవాసాలు మీరు నిష్టాపరతను అవలంభించడం కోసమే విధిగావించబడ్డాయి.

కావున ఉపవాసాలతో పాటు మనం మన నిష్టాపరత ప్రామాణికాన్ని పెంచుకున్న తరుణంలోనే మరియు అన్ని రకాల చెడుల నుండి తమను తాము కాపాడుకుంటూ అల్లాహ్ తాలా యొక్క అభయంలోకి రావడానికి ప్రయత్నించినప్పుడే మనం ఈ ఉపవాసాల నుండి రమజాన్ మాసం నుండి అనుగ్రహాన్ని పొందిన వారము అవుతాము. ఉపవాసం ఒక ఢాలు వంటిది అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. (సహి బుఖారి, కితాబుత్తౌహీద్, బాబ్ ఖౌలల్లాహు తాలా యరీదూన అన్ యుబద్దిలూ కలామల్లాహి హదీస్ 7492) కేవలం పేరుకు మాత్రమే ఉపవాసాలు పాటించినచో సరిపోతుందా?. సహ్రీ మరియు ఇఫ్తారి భుజించడంతో సరిపోతుందా? . కాదు. వాటి మాధుర్యాన్ని కూడ ఆస్వాదించుటకు ప్రయత్నించాలి. నేను ముందుగా తెల్పినట్లుగా వాటి ముఖ్య ఉద్దేశమును కూడ అల్లాహ్ తాలా ఆదేశం మేరకు అనగా లా అల్లకుం తత్తఖూన (బఖ్రాహ్:184) మీరు నిష్టాపరతను అవలంభించండి ని కూడ దృష్టియందుంచుకోవాలి. కావున మనం మన ఉపవాసాలను, ఈ రమజాన్‌ను కేవలం అల్లాహ్ కొరకు ప్రత్యేకించబడిన మరియు అల్లాహ్ ప్రీతిని పొందుటకు యోగ్యముగా ఉపవాసాలుగా, రమజాన్ మాసంగా తీర్చిదిద్దుకోవాలి. వీటి ప్రతఫలము స్వయముగా అల్లాహ్‌యే కావున అల్లాహ్ తాలా మన నుండి కోరుకున్న విధముగా, ఏ ప్రామాణికం కొరకు అతడు ఉపవాసాలను విధిగావించాడో ఆయా ఆ ప్రామాణికానికి చేరుకోవడానికి మనం ప్రయత్నించాలి. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ తాలా యొక్క నిష్టాపరతను అవలంభించుకోవాలని అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేశాడు.

మనం తమకు తాముగా ముసల్మానులుగా, విశ్వాసులుగా ప్రకటించు కుంటాము. అంతేగాకా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలకు అనుగుణముగా నడుచుకుంటూ, వారిపై సంపూర్ణ విశ్వాసాన్ని పెంపొందించుకుంటూ వారి భవిష్యవాణిల ప్రకారం మసీహ్ మరియు మహ్దీగా రావలసిన వారే హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారి రూపంలో వచ్చారు, నేడు ఇస్లాం ధర్మ పునరుద్ధరణ కార్యక్రమాలు అల్లాహ్ తాలా వాగ్దానాల మేరకు ఈ మసీహ్ మరియు మహ్ది చేతుల మీదుగానే కొనసాగుతాయని కూడ మనం వాగ్దానాలు చేస్తుంటాము. కావున మన బాధ్యత ఏమిటనగా, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన స్ఫూర్తిని మనలో పెంపొందించుకోవడం కోసం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నుండి మార్గదర్శకాన్ని పొందాలి.

ఈ క్రమంలోనే మనం నిష్టాపరతను గూర్చి వారు మనకు ఏమి తెలిపారని చూసినచో నిష్టాపరత అంటే ఏమిటి? అనే అంశంను గూర్చి తెల్పునట్టి రచనలు మనకు కనిపిస్తుంటాయి. నేను ముందుగా తెల్పినట్లుగా మనం ముసల్మానులము అని, మనం విశ్వాసులలో పరిగణించబడుతామని వాగ్దానాలు చేస్తున్నాము కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా తెల్పుచున్నారు. వినండి! విశ్వాసపు ప్రథమ స్థాయి మానవుడు నిష్టాపరతను అవలంభించడమే. ఆపై నిష్టాపరత అంటే ఏమిటి? అనే అంశాన్ని కూడ వివరించారు.

దాని సమాధానం ఏమిటనగా, అన్ని రకాల చెడుల నుండి తమను తాము కాపాడుకోవడం. ఒకవేళ మనం ఈ విషయంను పరీక్షించి చూసినచో ఇది సామాన్యమైన విషయం కాదు. మనలను మనం పరిశీలించి చూసుకున్నప్పుడే

మనం నిష్కాపరత యొక్క హక్కులను చెల్లిస్తున్నామా? లేదా? దేవుని హక్కులను చెల్లిస్తున్నామా? లేదా?. మనం నిష్కాపరతను అవలంభిస్తూ దేవుని ప్రాణుల హక్కులను కూడ చెల్లిస్తున్నామా? లేదా? అని చూసుకున్నప్పుడే మనకు వాస్తవం తెలుస్తుంది. హుజూర్ (అ) ఇలా తెలిపారు: ఎప్పటి వరకైతే ఈ విషయాలను గూర్చిన పూర్తి పరిజ్ఞానం మనకు లభించదో అప్పటి వరకు మనకు నిష్కాపరత అంటే ఏమిటో తెలియదు. పరిజ్ఞానంను తప్పకుండా పెంచుకోవాలి. ఎందుకనగా పరిజ్ఞానం లేకుండా ఏదియును సాధించలేము. దానిని మానవుడు పొందనే పొందలేడు. హుజూర్ (అ) ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా హక్కులు ఏమిటి?, అల్లాహ్ దాసుల హక్కులు ఏమిటి? ఏయే ఏయే పనుల నుండి అల్లాహ్ తాలా నిలువరించాడు?. ఏయే ఏయే పనులను చేయమని అల్లాహ్ తాలా ఆదేశించాడు? అనే పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి అల్లాహ్ తాలా పదే పదే ఖుర్ఆన్ కరీంను చదవమని ఆదేశించాడు. ఇలా తెలిపారు: మీరు ఖుర్ఆన్ కరీంను చదువుచున్నప్పుడు చెడు పనులను గూర్చి వ్రాసిపెట్టుకొనుము. ఆ తరువాత దేవుని అనుగ్రహం మరియు అతని సహాయ సహకారాలతో ఆ చెడుల నుండి దూరం ఉండడానికి ప్రయత్నించుము. వారు (అ) ఇలా తెలిపారు: ఇది నిష్కాపరత యొక్క మొదటి స్థాయి.

మొత్తానికి ఈ రమజాన్ మాసంలో మనం పవిత్ర ఖుర్ఆన్‌ను పారయణం చేస్తుంటాము. సాధారణముగా ఈ మాసంలో ఖుర్ఆన్ పారాయణం వైపు ఎక్కువ శ్రద్ధ కల్గుతుంది. కావున అందులో పేర్కొనబడిన మంచి పనులను, చెడు పనులను గుర్తించి చెడు పనుల నుండి దూరం ఉంటూ మంచి పనులు చేయడానికి ప్రయత్నించాలి. అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నించాలి. హుజూర్ (అ) ఇలా తెలిపారు: పవిత్ర ఖుర్ఆన్‌లో ఆది నుండి అంతం వరకు మంచి మరియు చెడు పనులను గూర్చిన దైవాదేశాల వివరణలు గలవు. కావున మనం వాటిని క్షుణ్ణముగా చూడాలి. వాటిని గూర్చి ఆలోచించాలి. వాటిని ఆచరించుటకు ప్రయత్నించాలి. ఇదే ఒక విశ్వాసి లక్షణం. ఎప్పటి వరకైతే మానవుడు నిష్కాపరతను అవలంభించడో అప్పటి వరకు అతని ఆరాధనలు, అతని దుఆలు ఆమోధయోగ్యం కాలేవు అనే విషయాన్ని హుజూర్ (అ) చాలా గట్టిగా చెప్పారు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన (మాయిదాహ్: 28) అని తెలిపాడు. అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా నిష్కాపరుల ప్రార్థనలనే స్వీకరిస్తాడు. కావున నిష్కాపరుల నమాజ్‌లు మరియు ఉపవాసాలే ఆమోదించ బడుతాయి. ప్రార్థనల ఆమోధం అనగా ఏమిటి?, దాని ఉద్దేశం ఏమిటి? దేనిని ఆమోదం అంటారు? అనే ప్రశ్నలకు హుజూర్ (అ) ఇలా సమాధానం ఇచ్చారు. నమాజ్ స్వీకరించబడిందని మనం పలికినచో దాని అర్థమేమనగా నమాజ్‌యొక్క ప్రభావాలు, శుభములు నమాజ్ చదువే వారిలో ఉత్పన్నమవుతాయి. ఎప్పటి వరకైతే ఆ ప్రభావాలు, శుభములు ఉత్పన్నం కావో అప్పటి వరకు అవి కేవలం నిలబడడం, కూర్చోవడమే అనబడుతాయి. కావున మన రమజాన్ మరియు మన ఉపవాసాలు మనలను ఈ ప్రామాణిక స్థాయికి చేర్చుతున్నాయా? లేదా? అని మనం చూసుకోవాలి. హుజూర్ (అ) ఇలా తెలిపారు. లోపాలు మరియు పాపాలలోనే ఉన్నచో వారు చేసే నమాజ్‌లు వారికి ఎలాంటి ప్రయోజనాన్ని కల్పించగలవో మీరే చెప్పండి. నిజానికి అతనిలో ఉన్నటు వంటి లోపాలు, పాపాలు నమాజ్‌ల వలన తగ్గిపోతుండాలి. ఇందుకోసం నమాజ్ చాలా శ్రేష్టమైన సాధనం. ఇలా తెలిపారు: విశ్వాసిగా మారాలనుకున్న వ్యక్తి యొక్క ప్రథమ మరియు క్లిష్టమైన స్థాయి చెడుల నుండి తనను తాను కాపాడుకోవడమే. దీనినే నిష్కాపరత అంటారు.

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 374-377, ఎడిషన్ 1984)

కావున మన ప్రార్థనలు, మన ఉపవాసాలు, మన ఖుర్ఆన్ పారాయణం ఒకవేళ మనలో మార్పును తీసుకరానిచో, ఉపవాసాల ముఖ్యోద్దేశమైన నిష్కాపరతను సాధించడానికి ప్రయత్నించనిచో మనం మన ఉపవాసాల లక్ష్యాన్ని సాధించలేదని అర్థం చేసుకోవాలి.

ఉపవాసం ఢాలు వంటిది అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ఆ ఢాలును గూర్చి చర్చించుకున్నాము కాని ఆ ఢాలును ఏ విధముగా ఉపయోగిస్తారు అనే విధానాన్ని మనం నేర్చుకోవడానికి ప్రయత్నించలేదు. మనం సహ్రీ మరియు ఇఫ్తారీల ఏర్పాటు చేసుకున్నాము కాని సహ్రీ మరియు ఇఫ్తారీలను భుజించు ఉద్దేశాన్ని మాత్రం పూర్తి చేయలేదు. మనం రోజంతయు ఏమి తినకుండా త్రాగకుండా గడిపాము. కాని మనం ఆ ఉపవాస లక్ష్యాన్ని పొందలేదు. కావున నిష్కాపరతతో పూర్తిగావించబడే ఉద్దేశం మరియు మనలో ఉత్పన్నం కావలసిన నిష్కాపరత ఉత్పన్నమైనాయా? లేదా? పరిక్షించి చూసుకోవాలి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు నిష్కాపరతను గూర్చి తెల్పిన ఉపదేశాలను నేను మీ ముందు ప్రస్తావించుతాను. తద్వారా నిష్కాపరత అంటే ఏమిటి? ఏలాంటి నిష్కాపరతను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనలో కల్గించాలని ఆశించారో వాటిని గూర్చి మనకు తెలుస్తుంది.

ఈ అంశంను గూర్చి ఒకచోట వారు(అ) ఇలా తెలిపారు: " మానవుడు శుభ్రం చేయబడు మరియు పవిత్రుడిగా మార్చునట్టి మరియు ప్రవక్తలు ఆవతరించునట్టి నిష్కాపరత ఈ ప్రపంచం నుండి కనుమరుగైనది. ఎవరో ఒక్కరు మాత్రమే ఖద్ అఫ్‌లహ మన్ జక్కాహా (అశ్శంష్:10)కు అనుగుణముగా ఉండవచ్చును. " అనగా ఎవరైతే తనను తాను పవిత్రుడిగా మార్చుకున్నాడో అతడు తన లక్ష్యాన్ని చేజిక్కించుకున్నవాడగును. తెలిపారు: ఏ ఒకరు ఖద్ అఫ్‌లహ మన్ జక్కాహాకు అనుగుణముగా ఉండవచ్చును. " పవిత్రత మరియు పరిశుభ్రతలు శ్రేష్టమైన సాధానాలు. మానవులు పవిత్రులు, పరిశుద్ధులైనచో దేవదూతలతో కూడ చేతులు కలుపవచ్చును. ప్రజలలో దీనికి ప్రాధాన్యత లేదు. లేనిచో దాని మాధుర్యం వారిలో ప్రతి ఒక్కరికి ధర్మబద్ధమైన మార్గంలోనే లభించేది. ధనమును ప్రోగుచేసుకోవడం కోసం దొంగ దొంగతనం చేస్తాడు. కాని అతడు సహనం పాటించినచో అల్లాహ్ తాలా అతనికి ఇతర మార్గాల ద్వారా ధనవంతున్ని చేసేవాడు." ఇది కేవలం మనకు కనిపించే దొంగతనం ఒక్కటే కాదు. కొందరు వ్యాపారులు కూడ కల్తీవస్తువులను విక్రయిస్తుంటారు. వారు కూడ ఈ పరిధిలోకి వస్తారు. " అదే విధముగా ఒక వ్యభిచారుడు వ్యభిచారం చేస్తాడు. ఒకవేళ అతడు సహనం పాటించినచో అల్లాహ్ అతని కోరికను మరొక విధముగా తీర్చేవాడు. అట్టి మార్గంలో అతని ప్రీతి కూడ ఉండును. హదీస్‌లో ఉన్న విషయమేమనగా, ఏ దొంగ కూడ దొంగ తనం చేయడు కాని విశ్వాస రహిత స్థితిలోనే. ఏ వ్యభిచారి వ్యభిచారం చేయడు కాని విశ్వాస రహిత స్థితిలోనే. " అనగా వారి మనస్సులో నుండి విశ్వాసం కనుమరుగైనప్పుడే వారు ఇలాంటి చర్యలకు పూనుకుంటారు. తెలిపారు: " మేక ముందు సింహం ఉన్నచో అది గడ్డిని కూడ తినలేదు. చివరికి మేకకు ఉన్న విశ్వాసం కూడ మానవులకు లేదు. " తప్పులను, పాపాలను చేయడానికి ముందు అనుక్షణం దేవుడు తమను చూస్తున్నాడని మానవులు ఆలోచించుకోవాలి. తెలిపారు: "నిష్కాపరతయే ముఖ్యోద్దేశం మరియు ముఖ్యకారకం. ఎవరికైతే ఇది లభిస్తుంది అతనికి అన్ని లభించినట్లే. ఈ నిష్కాపరత లేనిదే మానవుడు చిన్నచిన్న తప్పులు, పెద్ద తప్పుల నుండి కాపాడబడలేడు. " చిన్న తప్పుల నుండి గాని, పెద్ద తప్పుల నుండి కాపాడుకోలేడు. " మానవులచే ఏర్పాటుచేయబడిన ప్రభుత్వ ఆదేశాలు పాపాల నుండి కాపాడలేవు. వారిలో భయాన్ని సృష్టించుటకు ఆదేశాలు వారి వెంట తిరుగలేవు. మానవుడు తనను తాను ఒంటరి అని భావించి పాపాలకు పాల్పడుతుంటాడు. లేనిచో అతడు ఎన్నడు పాపాలు చేయడు. ఎప్పుడైతే తనను తాను ఒంటరిగా భావించుకుంటాడో అప్పుడు అతడు నాస్తికుడిగా మారిపోతుంటాడు. " ఆ సమయం అతనిలో విశ్వాసం ఉండదు. దేవుడు అతని హృదయం నుండి బయటికి వస్తాడు. ఆ సమయంలో అతడు నాస్తికుడుగా మారిపోతుంటాడు. " నా దేవుడు నాతో ఉన్నాడు, నన్ను చూస్తున్నాడు అని ఆలోచించడు. ఒకవేళ అతడు అలా ఆలోచించినచో " దేవుడు చూస్తున్నాడని "అతడు ఎన్నడు పాపాలు చేయడు. కావున నిష్కాపరత వలనే అన్ని లభిస్తాయి. పవిత్ర ఖుర్ఆన్ కూడ ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ (ఫాతిహా:5) ద్వారానే ప్రారంభించడం జరిగింది. దీని అర్థం కూడ నిష్కాపరతయే. అనగా మానవుడు తనకు తానుగా చేయాలని ఆలోచిస్తాడు. కాని భయం వలన ఏమి చేయలేకపోతాడు. అప్పుడు దేవుని అనుగ్రహం వలనే సాధ్యమని భావిస్తాడు. అందుకే అతడు ఇక ముందు కూడ దేవుని సహాయాన్ని ఆర్జిస్తుంటాడు. " అల్లాహ్ తాలా నుండి సహాయాన్ని కోరుకుంటాడు. ఒకవేళ ఏదైని సత్కార్యం చేసిన కూడ అది తన గొప్పదనం కాదని, తన మనస్సు పవిత్రమైనదని, తాను ఉన్నతమైన స్థాయికి చేరుకున్నానని ఆలోచించకుండా ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధ్యమైనదని, అతడే నాకు ఈ సత్కార్యం చేయు అవకాశంను కల్పించాడని, నమాజ్ చదువే అవకాశాన్ని, దుఆ చేయు భాగ్యాన్ని కల్పించాడని భావిస్తాడు. " మరో అధ్యాయం హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖ్రాహ్:3)తో ప్రారంభమవుతుంది. నమాజ్, రోజా, జకాత్ వంటివన్నియు మానవుడు నిష్కాపరుడైనప్పుడే స్వీకరించబడుతాయి. ఆ సమయంలో అల్లాహ్ తాలా పాపాలను ప్రేరేపించు వాటినన్నింటిని దూరం చేశాడు. " అనగా ఒకవేళ నిష్కాపరత ఉన్నచో పాపాల వైపు ప్రేరేపించు కారకాలన్నింటిని దూరం చేస్తాడు. "ఒకవేళ భార్య అవసరం ఉన్నచో భార్యను ఇస్తాడు. మందుల అవసరం ఉన్నచో మందులను ఇస్తాడు. ఏ వస్తువు అవసరం ఉన్నదో దానిని ఇస్తాడు. అతనికి అంతు చిక్కని మార్గాల ద్వారా అతనికి సిరి సంపదలను ఇస్తాడు. " తెలిపారు: " ఖుర్ఆన్ షరీఫ్‌లో మరొక సూక్తి ఉన్నది.

ఇన్నల్లజీన ఖాలు రబ్బునల్లాహు సుమ్మస్తఖాము తతనజ్జలు అలైహిముల్ మలాఇకతూ అల్లా తఖాఫూ వలా తహ్జనూ (హామీమ్ సజ్దా: 31) దీని అర్థం కూడ నిష్టాపరతయే. సుమ్మస్తఖాము అనగా వారిపై భూకంపం వచ్చిన, సమస్యలు వచ్చినా, తూఫానులు వచ్చినా అతనితో చేసిన వాగ్దానంనకు అనుగుణముగా వారు నిలబడుతారు. " అల్లాహ్ తాలాతో విధేయతతో కూడిన అనుబంధాన్ని ఏర్పర్చుకుంటారు. ఒక్కసారి విశ్వసించినచో అట్టి విశ్వాసంపై పటిష్టంగానే ఉంటారు. అంతేగాని చిన్నపాటి ఆటుపోటులకే చలించరు, కంపించరు.

" మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఎప్పుడైతే మానవులు ఆ విధముగా వ్యవహరిస్తారో, స్వచ్ఛతను, విధేయతను ప్రదర్శిస్తారో అందుకు వారికి ప్రతిఫలంగా తతనజ్జలూ అలైహిముల్ మలాఇకతు శుభవార్తను అవ్వబడుతుంది. అనగా వారిపై దేవదూతలు అవతరించి మీరు భయపడకండి, బాధపడకండి. మీ దేవుడు మిమ్ములను సంరక్షించుకుంటాడు. వబష్షిరూ బిల్ జన్నతిల్లతి కుంతుం తూఅతూన్ (హామీమ్ సజ్దా:31) అట్టి స్వర్గం పట్ల మీరు సంతోషంగా ఉండండి. అట్టి స్వర్గం అనగా ప్రాపంచిక స్వర్గం. ఈ విషయం కూడ ఖుర్ఆన్ మజీద్‌లో ఉన్నది. వలిమన్ ఖాఫ మఖామ రబ్బిహీ జన్నతాని (అర్రహ్మాన్:47) మరల ఇలా కూడ గలదు. నహ్నూ అవ్‌లియాఉకుం ఫిల్ హయాతిద్దునియా వఫిల్ ఆఖిరతి (హామీమ్ సజ్దా: 32) ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో మేము మిమ్ములను పర్యవేక్షిస్తుంటాము. మేము మీ మిత్రులము."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 251–253, ఎడిషన్ 1984)

అల్లాహ్ స్నేహాన్ని, అతని సంరక్షణను పొందువారు ఎంతటి అదృష్టవంతులు. వారు తమ ప్రతీ పనిని అల్లాహ్ ప్రీతి కొరకే చేస్తుంటారు.

విశ్వాసులు మరియు అవిశ్వాసుల విజయంలో ఎలాంటి వ్యత్యాసం ఉంటుంది?. ఆ విజయాన్ని విశ్వాసి ఎలా చూస్తాడు? అవిశ్వాసుడు ఎలా చూస్తాడు? అనే అంశాలను వివరిస్తూ ఇలా తెలిపారు: ఎల్లప్పుడు మీ దృష్టియందు ఉంచుకోవలసిన నిబంధన ఏమిటనగా, ఒక విశ్వాసి తనకు లభించిన విజయం పట్ల సిగ్గుపడుతుంటాడు. ఎందుకు సిగ్గుపడుతాడు?. ఎందుకనగా అతడు తనను తాను అందుకు అర్హుడిగా భావించుకోడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే తనకు ఇవన్నియు లభించాయని భావిస్తాడు. తనకు చేకూరినవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే నని, అంఉలో తన ప్రమేయమేమి లేదని, తన తెలివి తేటల వలన గాని, తన విజ్ఞానం వలన గాని, తన సిరి సంపదల వలన గాని, తన ఆరోగ్య పరంగా గాని లభించలేదని, కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే లభించాయని విశ్వసిస్తాడు. ఎప్పుడైతే అతనిలో ఈ భావాలు కదలాడుతాయో అప్పుడు అతడు దేవుడు తనను అనుగ్రహించాడని తలచుకొని వెంటనే అతడు దేవునికి కృతజ్ఞతలు తెల్పుకుంటాడు. ఆ తరువాత తన అడుగులను ముందుకే వేస్తుంటాడు. ఆపై ప్రతీ సమస్యలో స్థిరత్వంగా ఉంటూ, విశ్వాసాన్ని పొందుతాడు. మరల ఇలా తెలిపారు: గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అవిశ్వాసునికి లభించిన విజయం చెడు దారులను పట్టిస్తుంది. విశ్వాసుని విజయం అతనికొరకు అనుగ్రహపు ద్వారాలను తెరుస్తుంది. కాని అవిశ్వాసుడు తన ప్రతీ విజయంపై గర్వితుడవుతాడు. దాని క్రెడిట్‌ను తనకే వర్తింపజేసుకుంటాడు. ఫలితముగా అతడు చెడులో మునిగి పోతుంటాడు. కాని విశ్వాసుడు, నిజమైన విశ్వాసుడు ప్రతీదానిని అల్లాహ్ తాలా అనుగ్రహంగా భావించినప్పుడు అతనిపై ఇంకా దైవానుగ్రహాల ద్వారాలు తెరుచుకుంటాయి. ఇలా తెలిపారు: అవిశ్వాసుని విజయం ఎందుకు చెడుకు మూలమవుతుందనగా అతడు ప్రతీ దానిని అల్లాహ్‌కు ఆపాదించడు. కేవలం తన కృషి, పట్టుదల, వివేకం, సామర్థ్యములను దేవునిగా భావిస్తాడు. కాని విశ్వాసి దేవునికి ఆపాదిస్తూ దేవుని ఒక నూతన పరిచయాన్ని సృష్టిస్తాడు. ఇలా ప్రతి విజయం తరువాత అతనితో దేవుని ఒక నూతన వ్యవహారం ప్రారంభమవుతుంది. అందులో మార్పుకూడ వస్తుంది. ఇన్నల్లాహ మఅల్లజీన త్తఖౌ (అన్నహల్: 129) నిష్టాపరులతోనే అల్లాహ్ తాలా ఉంటాడు.

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో తఖ్వా అనే పదం చాలా సార్లు వచ్చింది. (100కంటే ఎక్కువ సార్లు వచ్చింది) మొదటి పదాన్ని జోడించి దాని అర్థంను చెప్పడం జరుగుతుంది. ఇక్కడ మఅ అనే పదం వచ్చింది. అనగా ఎవరైతే దేవునికి ప్రాధాన్యత నిస్తారో వారికే దేవుడు కూడ ప్రాధాన్యతను ఇస్తాడు. ప్రపంచంలో అన్ని రకాల అవమానాల నుండి కాపాడుతాడు. తెలిపారు: నా విశ్వాసం ఏమనగా, ఒకవేళ మానవుడు ఈ ప్రపంచంలో అన్ని రకాల అవమానాల నుండి, కఠినాల నుండి కాపాడబడ దలచినచో అతని కొరకు ఒకే మార్గం ఉన్నది. ఆ మార్గం నిష్టాపరతను అవలంభించడం. ఆ తరువాత అతనికి ఏ లోటు ఉండదు. కావున విశ్వాసి విజయం అతనిని ముందుకు తీసుకవెళ్ళుతుంది. అతడు ఒకే చోట నిలబడి ఉండడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 155–156, ఎడిషన్ 1984)

ఇలా తెలిపారు: " నిష్టాపరత యొక్క ప్రభావం ఈ ప్రపంచంలోనే విశ్వాసునిపై చూపడం ప్రారంభమవుతుంది. ఇది కేవలం అప్పు కాదు. నగదు. ఏ విధముగానైతే విషం మరియు ఔషదాల ప్రభావాలు మానవ శరీరాలపై వెను వెంటనే చూపబడుతాయో అవి విధముగా నిష్టా పరత ప్రభావం కూడ చూపబడుతుంది."(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 324, ఎడిషన్ 1984)

కావున సత్కార్యములు చేసిన, ప్రార్థనలు చేసిన, పుణ్యములు చేసిన కూడ మానవునిపై ప్రభావం పడదం లేనిచో ఇది చింతించవలసిన విషయం. చాలా మంది ఈ ప్రశ్నను వ్రాస్తుంటారు. ఏ విధముగా తెలుస్తుంది అని ప్రశ్నిస్తుంటారు. ఏ విధముగా తెలుస్తుందనగా ఒకవేళ సత్కార్యముల వైపు ఆసక్తి పెరిగినచో, అల్లాహ్ తాలా వైపు ఆసక్తి పెరిగినచో అతడు చేసే పని అల్లాహ్ తాలా ప్రీతి కొరకు చేస్తున్నాడని అర్థం. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ ఆ పనిలో శుభమును కల్పిస్తాడు.

నిష్టాపరతతో కూడిన మార్గాలను సూచిస్తూ, వాటి పట్ల ఆసక్తిని పెంచుతూ హుజూర్ (అ) ఇలా తెలిపారు: " నిష్టాపరతతో కూడిన అతి సూక్ష్మమార్గాలను అనుసరించడం వలనే మానవునిలో ఆధ్యాత్మిక సౌందర్యం శోభిస్తుంది. నిష్టాపరతతో కూడిన అట్టి సూక్ష్మ మార్గాలు ఆధ్యాత్మిక సౌందర్యానికి అతి సూక్ష్మ రూపు రేఖలు మరియు గుర్తులు అని అర్థం. " నిష్టాపరతతో కూడిని సూక్ష్మ మార్గాలనగా, ఆధ్యాత్మిక పరంగా మానవునిలో ఒక అందం ఏర్పడుతుంది. " అల్లాహ్ తాలా యొక్క న్యాసాలకు, విశ్వాస వాగ్దానాలకు సాధ్యామైనంత వరకు అవకాశాలను కల్పించడం, తల నుండి కాలు వరకు ఉన్నటు వంటి అన్ని శక్తులు, అవయవాలలో బయటికి కనిపించేవి అనగా కన్నులు, చెవులు, చేతులు, కాళ్ళు, ఇతర అవయవాలు మరియు శరీరంలో ఉన్నటు వంటి మనస్సు మరియు ఇతర అవయవాలు, సుగుణాలు వంటి వాటిని సాధ్యమైనంత వరకు వాటి అవసరాలకు అనుగుణముగా ఉపయోగించడం, మరియు అధర్మ పనుల నుండి దూరంగా ఉంచడం, వాటి దొంగ దాడుల నుండి మేల్కొలుపుగా ఉండడం. మరియు అదే విధముగా దాసుల హక్కులను చెల్లించడమే అని అర్థమవుతుంది. " ఇవన్నియు విశ్వాస వాగ్దానాలు. ఈ వాగ్దానాలను మనం అల్లాహ్‌తో చేశాము. అనగా మన కన్నులతో చూడవలసిన వాటినే చూడాలి. చెడు చూపు చూడరాదు. చెడు పనుల నుండి కాపాడుకోవాలి. చెడు మాటలు వినకుండా మన చేవులను చూసుకోవాలి. చేతులు మరియు కాళ్ళతో కూడ మంచి పనులే చేయాలి. మనస్సులో ఉన్నటు వంటి చెడు ఆలోచనలను దూరం చేసుకొని, దాని కోసం కూడ ఎక్కువ అస్తగ్ఫార్‌లు చదవాలి.

ఇతర శక్తి సామర్థ్యముల నుండి ప్రయోజనం పొందాలి. మన గుణగణాలను ఉన్నత స్థాయి ప్రామాణికానికి చేర్చుకోవాలి. ఇవన్నియు కూడ విశ్వాస వాగ్దానాలే. మానవుడు ఈ వాగ్దానాలను అల్లాహ్ తాలాతో చేశాడు. తెలిపారు: మీరు వాటిని నెరవేర్చాలి. వాటితో పాటు దేవుని దాసుల హక్కులను కూడ నెరవేర్చుటకు ప్రయత్నించుము అని కూడ తెలిపాడు. దేవుని దాసుల ఏ హక్కులైతే ఉన్నాయో వాటిని కూడ తప్పకుండా నెరవేర్చవలెను. పైన పేర్కొనబడినవి మీ కోసం కాని, ఇకపై దాసుల హక్కులను కూడ చెల్లించాలి. ఈ హక్కులు చెల్లించబడినప్పుడే తెలిపారు. " ఈ విధానము వలనే మానవుని ఆధ్యాత్మిక సౌందర్యం ముడిపడి యున్నది." అల్లాహ్ హక్కులను చెల్లించాలి. దేవుని దాసుల హక్కులను చెల్లించాలి. అప్పుడే ఆధ్యాత్మిక సౌందర్యం మానవునిలో జనిస్తుంది. " అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో నిష్టాపరతను వస్త్రాలతో పోల్చాడు. అందుకే లిబాసుత్తఖ్వా అనే పదాన్ని ఉచ్చరించాడు. ఈ పదం కూడ ఆధ్యాత్మిక ఆందం, ఆధ్యాత్మిక సౌందర్యం నిష్టాపరతతోనే జనిస్తాయని తెల్పడం జరిగింది. మానవుడు దేవుని న్యాసాలన్నింటిని మరియు విశ్వాస వాగ్దానాలు మరియు ప్రాణకోటి పట్ల ఉన్నటు వంటి న్యాసాలన్నింటిని, వాగ్దానాలన్నింటిని సాధ్యమైనంత మేరకు నెరవేర్చవలెను. అనగా అతి సూక్ష్మ మార్గాలను అనుసరించి సాధ్యమైనంత వరకు సాధించడం" (జమీమ బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 21, పుట 209–210)

ప్రార్థనల విషయంలో అల్లాహ్ తాలా ఆదేశాలు గలవు. తమ వ్యక్తిత్వాన్ని సరి చేసుకోవడంను గూర్చి, ప్రజల హక్కులను చెల్లించుటను గూర్చి, చాలా లోతుగా వెళ్ళి వాటిని చెల్లించుటకు ప్రయత్నించుము. ఎప్పటి వరకైతే మానవుడు దేవుని హక్కులను మరియు అతని దాసుల హక్కులకు చెందిన అతి చిన్న అంశాన్ని కూడ దృష్టియందుంచుకొని అమలు చేయడానికి ప్రయత్నించనంత వరకు నిష్టాపరతతో కూడిన ప్రామాణికాన్ని సాధించలేరని తెలిపారు. ఇది చాలా ముఖ్యమైన అంశం. దీనిని మనం గుర్తుంచుకోవాలి. కేవలం ప్రార్థనలనే చేస్తూ అతని దాసుల హక్కులను

చెల్లించనిచో అట్టి ప్రార్థనలు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేవు. మరియు ప్రజల కొన్ని హక్కులను చెల్లించి, దేవున్ని మర్చిపోయి, మేము దేవుని దాసుల హక్కులను చెల్లిస్తున్నామని ప్రజలు చెప్పుకున్నట్లుగా ఉన్నచో వీరు కూడ నిష్టాపరతతో కూడిన మార్గంలో నడుచువారు కారు. ఒక నిజమైన విశ్వాసి ఇరు హక్కులను తప్పకుండా దృష్టియందుంచుకోవాలి.

మరల దురాచారాలు విస్తరించడం మరియు నిష్టాపరత నుండి దూరంగా వెళ్ళడంను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు: " వేలాది దురాచారాలు ప్రతి వర్గంలో, ప్రతి జాతిలో వివిధ రూపాలలో వెలిసాయి. ఇస్లాం యొక్క ముఖ్యోద్దేశం మరియు లక్ష్యమైన నిష్టాపరత మరియు పవిత్రతలు వేటి స్థాపన కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భయంకరమైన కష్టాలను అనుభవించారో, వాటిని ఒక ప్రవక్త మనస్సు గాకుండా మరె మనస్సుకూడ భరించలేదు. అలాంటి నిష్టాపరత, పవిత్రతలు కనుమరుగైపోయాయి. జైలుకు వెళ్ళి చూడండి. నేరస్థులలో ఎక్కువ మంది ఎవరు ఉన్నారో చూడండి!. " అనగా నేరాలు చేసిన వారిలో అధికులు ఎవరు ఉన్నారో చూడండి. ముసల్మానులే ఎక్కువ నేరాలు చేస్తున్నారనే విషయం వైపు హుజూర్ (అ) సూచిస్తున్నారు. ఘానలో మన ఒక మినిష్టర్ ఉన్నాడు. నేను గతంలో కూడ ఈ విషయాన్ని తెలిపాను. వారు ఇలా తెలిపారు. మా సమావేశం జరుగుతుంది. సమావేశ మధ్యలో అన్యులు మా జైళ్ళలో అధిక నేరస్థులుగా ముసల్మానులే ఉన్నారని అన్నారు. అందుకు మన మినిష్టర్ గారు నేను అహ్మదీయుడిని. నేను చాలెంజ్ చేస్తున్నాను. ఆ ముసల్మాను నేరస్థులలో అహ్మదీయులు ఉండరు. ఒకవేళ ఉన్నచో నామమాత్రముగానే ఉంటారు అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు వెళ్ళి అధ్యాయణం చేయగా వారి మాట నిజమైంది. నిజమైన విశ్వాసి, నిజమైన అహ్మదీయుని సంకేతమిది. ఈ విధానమే ప్రచారానికి చాలా పెద్ద ఆధారం అవుతుంది. ఒకవేళ మనం ఈ విషయాన్ని మన ముందు ఉంచుకున్నచో, ప్రతి పనిలో, ప్రతి వ్యవహారంలో, తమ వ్యాపారంలో, తమ ఉద్యోగాలలో, తమ రోజు వారి కార్యకలాపాలలో ప్రజలకు తమ ఉన్నత సుగుణాలను చూపినచో, తమ ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచుకున్నవారు కావలెయును. నిష్టాపరతను మనస్సులో ఏర్పాటు చేసుకోను వారు కావలెను. దైవభీతిని మనస్సులో కల్గించుకునేవారు కావలెను. అప్పుడు ఇవి మనలను సంస్కరించడమే గాకుండా ఒక నిశబ్ద ప్రచార సాధనంగా కూడ తోడ్పడుతాయి.

తెలిపారు: "వ్యభిచారం, మధ్యపానం, ఇతరుల హక్కులను హరించివేయడం మరియు ఇతర నేరాలు చాలా ఎక్కువగా జరుగుచున్నాయి. ఒక విధముగా చూసినచో దేవుడు అనేవాడే లేడు అన్నట్లుగా ఉన్నది. ఒకవేళ వివిధ జాతుల చెడు స్వభావాలు, లోపాలను గూర్చి వివరంగా చర్చించ దలచినచో ఒక పెద్ద పుస్తకమే తయారు అవుతుంది. ప్రతి వివేక వంతుడు, ఆలోచన గల మానవుడు, జాతికి చెందిన అనేక మంది పరిస్థితులను చూసినచో ఖుర్ఆన్ కరీం యొక్క ముఖ్యోద్దేశమైన, గౌరవప్రదనీకి చిహ్నమైన, మంచి తనానికి మూలమైన నిష్టాపరత నేడు కనిపించడం లేదు. " ఖుర్ఆన్ కరీం నిష్టాపరతను పెంపొందించాలని చూస్తుంది. ఖుర్ఆన్ కరీం యొక్క ముఖ్యోద్దేశం కూడ ఇదే. కాని ఆ ఉద్దేశమే ముసల్మానులలో కనిపించకుండా పోయింది. ఇలా తెలిపారు: "అన్యులలో మరియు ముసల్మానులలో ఒక ప్రత్యేక వ్యత్యాసమైన ఆచరణాత్మకమైన స్థితి చాలా బలహీనమైపోయింది, చెడిపోయింది కూడ" (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 4, ఎడిషన్ 1984)

ఒకవేళ ఇదే పరిస్థితి నెలకొన్నచో ప్రచారం ఏమి చేయగలము. ముసల్మానుల ప్రభావం ప్రపంచం ఎలా ఉంటుంది?. దీని పర్యావసానమునే నేడు మనం చూస్తున్నాము. దీని పరిష్కారం అహ్మదీయుల వద్దనే ఉన్నది. ఒకవేళ మనం కూడ చెడిపోయినచో మరి ఎవరు చక్కదిద్దెదరు?. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలన్నియు పూర్తి గావించబడును. కాని ఒకవేళ మనం అందులో భాగస్వాములం కానిచో అల్లాహ్ తాలా ఇతర జాతుల వారిని తీసుకవచ్చును. వారి ద్వారా తన వాగ్దానాలను పూర్తి చేయును.

మన సమాజ పరిస్థితులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఇంత దయనీయముగా మారిపోయినచో మనం ఎంతగా చింతించవలెను. మన సత్కార్యములు మరియు నిష్టాపరత కోసం ఎంతగా ఆందోళన చెందవలసి ఉందును. మన వారసుల పుణ్య మరియు నిష్టాపరతల ప్రామాణికంను గూర్చి ఎంతగా ఆవేదన వ్యక్తపర్చాలి. వారు (అ) ఈ విషయాన్ని కూడ తెలిపారు. అనగా అల్లాహ్ తాలా అనుగ్రహాలతో ప్రయోజనం పొందకపోవడం నిష్టాపరతని భావించకండి. నిజానికి వాటి నుండి ప్రయోజనం పొందనిచో అది కూడ నిష్టాపరత నుండి దూరం కావడమనే అర్థం.

కొంత మంది పండితులు, ఫీర్లు, ఫకీరులు ప్రదర్శనకారి కోసం సాధారణ వస్త్రాలను ధరించి రుచిపచి లేని వంటలను తింటూ ఉంటారు. తద్వారా వారు నిష్టాపరులని, చాలా పుణ్యాత్ములని నమ్మించడానికి ప్రయత్నిస్తారు. తెలిపారు." గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మానవుడు అన్ని వేళలలో, అన్ని స్థితులలో దుఆలు చేస్తుండాలి. మరియు అమ్మా బినిఅమతి రబ్బిక ఫహద్దిస్ (జుహా:12) ఆదేశానికి అనుగుణముగా నడుచుకోవాలి. దేవుడు అనుగ్రహించిన అనుగ్రహాలను కొనియాడాలి." వాటిని గూర్చి ప్రస్తావించాలి. వాటిని గూర్చి చెప్పుకోవాలి. " తద్వారా కూడ దేవుని పట్ల ప్రేమ పెరుగుతుంది. మరియు " అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించినప్పుడు " అతని పట్ల వినయ విధేయతలను ప్రదర్శించుటకు ఒక ఉత్సాహం పుట్టుకొస్తుంది. కోనియాడడం అనగా మానవుడు కేవలం నోటితో వాటిని గూర్చి పొగడడం మాత్రమే కాదు. శరీరంపై కూడ వాటి ప్రభావాలు కనిపించాలి. ఉదా॥ ఒక వ్యక్తికి అల్లాహ్ తాలా మంచి దుస్తువులు ధరించే భాగ్యాన్ని కల్పించినా కూడ, అతడు మాత్రం ఎల్లప్పుడు మాసిపోయిన, సరిగా శుభ్రం చేయని దుస్తువులను ధరిస్తూ ఇతరులకు తన ఐశ్వర్యంను గూర్చి తెలియకూడదని, ఇతరుల దయాదాక్షణ్యాలను పొందాలని చూసినచో అతడు పాపం చేసినవాడు అవుతాడు. ఎందుకనగా అతడు దేవుడు ఇచ్చిన బహుమతులను, అనుగ్రహాలను దాచాలను కుంటున్నాడు. దాంబికత్వంను ప్రదర్శించుతున్నాడు. మోసం చేస్తున్నాడు, సంశయంలో పడేస్తున్నాడు. ఇది ఒక విశ్వాసి విధానం కాదు. " ఇలాంటి విశ్వాసులు అనబడరు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మం వీరికి భిన్నముగా ఉన్నది. " అనగా వారికి అందుబాటులో ఉన్న ప్రతీదానిని ఆచరించి చూపేవారు. అంతేగాని ఒకేవైపు ఎన్నడు మొగ్గు చూపలేదు. విలువైన వస్త్రాలు ఉన్నచో వాటిని ధరించేవారు. ఒకవేళ లేనిచో సాధారణమైన దుస్తువులనే ధరించేవారు. తెలిపారు. " హుజూర్ (స) వద్ద ఉన్న దుస్తువులను ధరించేవారు. ధరించకుండా తిరస్కరించేవారు కాదు. ఎలాంటి దుస్తువులు బహూకరించబడిన స్వీకరించేవారు. కాని హుజూర్ (స) తరువాత కొందరు ప్రజలు ఆ విధానంలో మార్పులు చేర్పులు చేశారు. ఒంటరితనాన్ని ప్రారంభించారు. కొందరు పండితులు మాంసం వంటకాలలో మట్టి కలిపి తినడంను చూస్తుంటాము. " తమను తాము సాధారణ పండితులుగా చెప్పుకుంటారు. మరియు మాంసంలో మట్టిని కల్పుకొని తింటారు. " ఒక ధార్మిక పండితుని వద్దకు ఒక వ్యక్తి రాగా, ఆ ధార్మిక పండితుడు ఆ వ్యక్తికి అన్నం పెట్టండి అని అదేశించారు. " ఆ ధార్మిక పండితులు తన శిష్యులతో ఆ అతిథికి భోజనం పెట్టండి అని అన్నాడు. " ఆ వ్యక్తి" ఆ అతిథుడు "నేను నీతో పాటే భోజనం చేస్తాను అని పట్టు పట్టాడు. " ఆ ఫీర్‌తో నేను మీతో కలిసి తింటాను అని అన్నాడు. " చివరికి ఆ వ్యక్తి ఆ ఫీర్‌తో కలిసి భోజనం చేయడానికి కూర్చోగా అతని ముందు నిమ్మఆకులతో గోలీలు చేసి పెట్టారు."

నిమ్మచెట్టు ఆకులు చాలా చేదుగా ఉంటాయి. తిన్నచో వాంతులు కూడ అవుతుంటాయి. అంతగా చేదు ఉంటుంది. ఆ ఆకులను వండించి అతనికి భోజనంగా పెట్టారు. ఆ భోజనానికి రుచి లేదు. రుచి ఎందుకు ఉంటుంది?. చాలా భయంకరమైన చేదు. తెలిపారు. "ఇలాంటి వ్యవహారాలను కొందరు అనుసరిస్తుంటారు. ప్రజలకు వారి ప్రత్యేకతలను, మహిమలను చూపించడమే వీటి ఆంతర్యం. కాని ఇస్లాం ధర్మం ఇలాంటి వాటిని మహిమలుగా పేర్కొనదు.

ఇస్లాం యొక్క మహత్యం నిష్టాపరతయే. దీని ద్వారా దైవ సాన్నిహిత్యం లభిస్తుంది. దీని ద్వారానే దేవదూతలు కూడ మాట్లాడుతారు. దేవుడు కూడ శుభవార్తలను అందిస్తాడు. మేము ఇలాంటివి బోధించము. ఎందుకనగా ఇస్లాం బోధనలకు ఇవి విరుద్ధం. పవిత్ర ఖుర్ఆన్ కులూ మినత్తైయ్యిబాతి " అనగా పరిశుభ్రమైన వాటిని భుజించండి "అని బోధిస్తుంది. కాని ప్రజలు మాత్రం శ్రేష్ఠమైన, పరిశుభ్రమైన పదార్థాలలో మట్టిని వేసుకోని అపరిశుభ్రముగా చేసుకుంటారు. ఇలాంటి ధర్మం ఇస్లాం ధర్మం ఏర్పడిన చాలా కాలం తరువాత వెలుగులోకి వచ్చింది. ఇలాంటి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను హెచ్చిస్తుంటారు. వారికి ఇస్లాంతో గాని, ఖుర్ఆన్‌తో గాని ఎలాంటి సంబంధం ఉండదు. వీరు స్వయముగా తమకంటూ ఒక ధర్మశాస్త్రాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఇలాంటి వారిని నేను చాలా ద్వేషంగా, చులకన దృష్టితో చూస్తుంటాను. మనకోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితం ఉన్నది. సాధ్యమైనంత వరకు మనం హుజూర్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అడుగుజాడలో నడవడంలోనే, వారికి భిన్నముగా నడుచుకోక పోవడంలోనే మనకు శ్రేయస్సు, భవిష్యత్తు ఉంటుంది. "

ఇది అన్నపానీయాలకు చెందిన అంశం. ఇకపోతే రోజువారి సుగుణాల విషయానికి వచ్చినచో వారు ఇలా తెలిపారు: "అదే విధముగా మహిళలు మరియు పిల్లలుతో ఉండే అనుబంధమును గూర్చి" చూసినచో ప్రజల కుటుంబ వ్యవహారాలను చూసినచో వారిని గూర్చి ఇలా తెలిపారు. " మహిళలు మరియు పిల్లలతో ఉన్న అనుబంధం మరియు సమాజంలో ప్రజలు తప్పుడు మార్గములను అవలంభించారు. సన్మార్గము నుండి తప్పిపోయారు. " చక్కటి దారిని వీడినారు. " ఖుర్ఆన్ షరీఫ్‌లో ఆషిరూ హున్న బిల్ మఅరూఫి (అన్నిసా:20) అని లిఖించబడింది. కాని నేడు అందుకు భిన్నముగా ఆచరిస్తున్నారు."

" మల్ఫూజాత్ సంపుటి 4, పుట 44, ఎడిషన్ 1984)

వారు సత్ప్రవర్తనతో వ్యవహరించడంను ప్రక్కకు ఉంచినచో కొన్ని కుటుంబాలలో దౌర్జన్యం కొనసాగుతుంది. మంచి దుస్తువులను ధరించే స్థోమత ఉన్నచో, మంచి భోజనంను భుజించు స్థోమత ఉన్నచో అది నిష్టాపరతను తగ్గించదు. పైగా పెంచుతుంది. ఇకపోతే సమాజ పరమైన లక్షణాలను గూర్చి కూడ చెప్పారు. తమ భార్యనుతో ఉత్తమముగా తప్పకుండా వ్యవహరించాలి. తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపాలి. వారి అవసరాలను తీర్చాలి. వారిని సరైన క్రమశిక్షణను ఇవ్వాలి. ఇది కూడ నిష్టాపరతయే. ఇవి ఖుర్ఆన్ కరీం యొక్క ఆదేశాలు. కావున దేవుని హక్కులు మరియు దాసుల హక్కులను రెండింటిని తప్పకుండ చెల్లించవలెను.

మరల వారు ఒక విషయాన్ని తెలిపారు: నిష్టాపరునికి అల్లాహ్ తాలా వైపు నుండి ఒక తేజస్సు ఇవ్వబడుతుంది. దీనిని గూర్చి వారు ఇలా తెలిపారు: " నిజమైన నిష్టాపరతతో మూర్ఖత్వం ఏకం కాదు. నిజమైన నిష్టాపరత తనతో పాటు ఒక తేజస్సును కల్గిఉంటుంది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. యా అయ్యుహల్లజీన ఆమనూ ఇన్ తత్తఖుల్లాహా యజ్అల్లకుం ఫుర్ఖానన్ వ యుకఫ్ఫిర్ అన్కుం సయ్యిఆతికుం (అన్ఫాల్:30) వ యజ్అల్లకుం నూరన్ తమ్షూన బిహి (అల్ హదీద్:29) అనగా ఓ విశ్వాసులారా! ఒకవేళ మీరు నిష్టాపరులుగా స్థిరముగా ఉండుము. అల్లాహ్ తాలా కొరకు నిష్ట అనే లక్షణాన్ని స్థిరత్వంతో, పటిష్టంతో అవలంభించినచో అల్లాహ్ తాలా మీలో మరియు ఇతరులలో ఒక బేధాన్ని ఏర్పర్చును. ఆ బేధమేమనగా, మీకు ఒక తేజస్సును ఇవ్వబడును. ఆ తేజస్సుతో మీరు అన్ని మార్గలలో నడువగల్గుతారు. అనగా ఆ తేజస్సు మీ పనులలో మరియు మా మాటలలో, మీ శక్తి సామర్థ్యంలో ఉండును. మీ మేధస్సులో తేజస్సు ఉండును. మీరు మాట్లాడే చలోక్తులలో కూడ తేజస్సు ఉండును. " అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు నడుచుకొను వారితో ఎలాంటి పొరపాట్లు జరుగవు. ఒకవేళ పొరపాటు జరిగినా కూడ వెంటనే అల్లాహ్ తాలా సంస్కరణ వైపు శ్రద్ధను కల్పించును. అస్తగ్ఫార్ వైపు అల్లాహ్ తాలా ప్రత్యేక శ్రద్ధను కల్పించును. తెలిపారు: "మీ చెలోక్తులలో కూడ తేజస్సు ఉండును. మీ కన్నులలో కూడ తేజస్సు ఉండును. మీచెవులలో కూడ తేజస్సు ఉండును. మీ నోటిపై కూడ తేజస్సు ఉండును. మీ మాటలలో, మీ ప్రతి ఒక్క చేతలలో మరియు మీ మౌనంలోకూడ తేజస్సు ఉండును. మీరు ఏయే మార్గాలలో నడుస్తారో ఆయా మార్గాలలో కూడ తేజస్సు ఉండును. మొత్తానికి మీరు ఎన్ని మార్గాలను అవలంభిస్తారో, మీ శక్తి సామర్థ్యములతో కూడిన మార్గాలు, మీ విజ్ఞతతో కూడిన మార్గాలు అన్నియు తేజస్సుతో నిండి యుండును. మీరు తల నుండి పాదాల వరకు తేజస్సుతో నిండియుండి నడుస్తారు."

ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 177-178)

మీ మార్గాలన్నియు మిమ్ములను సత్కార్యముల వైపు నడిపించు మార్గములై ఉండును. మీ శక్తి సామర్థ్యములు కూడ మీతో సత్కార్యములను చేయించును. మీలో ఆలోచనలు మరియు ఊహలు కూడ పుణ్య కార్యములకు చెందినవై ఉంటాయి. చెడు ఆలోచనలు చెరిపివేయబడుతాయి. ఇలాంటి సమాజం ఏర్పడినచో నిశ్చయముగా అది నిష్టాపరతతో వ్యవహరించు వారి సమాజమే అనబడుతుంది. తెలిపారు: " అనాధిగా కొనసాగుచున్న సృష్టి ధర్మమేమనగా, ఇవన్నియు సంపూర్ణమైన దైవజ్ఞానం లభించిన తరువాతయే దొరకుతాయి. భయం, ప్రేమ, విలువలకు మూలం సంపూర్ణ దైవజ్ఞానమే. కావున ఎవరికైతే ఈ సంపూర్ణ జ్ఞానం లభిస్తుందో వారికి భయం మరియు ప్రేమను కూడ పూర్తి స్థాయిలో అందించబడుతుంది. ఎవరికైతే భయం మరియు ప్రేమను పూర్తి స్థాయిలో అందించబడుతాయో వారికి తెలియకుండా జరిగిన పాపాములన్నింటిని నుండి వారికి మోక్షం లభిస్తుంది.

కావున అట్టి మోక్షం కోసం మనకు ఎలాంటి రక్తపు అవసరం లేదు, ఏ సిలువ అవసరం కూడ లేదు. ఎలాంటి పాప పరిహారపు బలిదానపు అవసరం కూడ ఉండదు. కేవలం ఒకే బలిని కోరుకుంటుంది. అది మన మనోవాంచలను బలి చేసుకోవడం. ఈ అవసరాన్నే మన ఉనికి కోరుకుంటుంది. ఇలాంటి బలిదానానికి మరోపేరే ఇస్లాం. " మనోవాంచనలను బలి చేయడం వలన నిష్టాపరత మార్గాలను అనుసరించుటకు అనుకూలంగా ఉంటుంది. దీనిని ఇస్లాం అని అంటారు. " ఇస్లాం యొక్క అర్థం కూడ బలికోసం తన మెడను ముందుకు పెట్టడం. అనగా పూర్తి ప్రీతితో తన ఆత్మను దేవుని ఆస్థానంలో అర్పించడం. ఈ ప్రియమైన నామమే ధర్మశాస్త్రం మొత్తానికి ఆత్మ మరియు ఆదేశాలన్నింటికి ప్రాణం లాంటిది. బలి అనేది నిండుమనస్సుతో మరియు ప్రీతితో మెడను ముందుకు పెట్టడం కోసం సంపూర్ణ అభిమానం, సంపూర్ణ ప్రేమను కోరుకుంటుంది. సంపూర్ణ అభిమానం సంపూర్ణ దైవజ్ఞానంను కోరుకుంటుంది. " ఎప్పటి వరకైతే ఒక వస్తువను గూర్చి పూర్తి అవగాహన కలుగదో అప్పటి వరకు ప్రేమ అనేది పుట్టదు. " కావున ఇస్లాం అనే పేరు కూడ నిజమైన త్యాగం కోసం సంపూర్ణ ప్రేమను, సంపూర్ణ అభిమానంను కోరుకుటుంది కాని మరే దానిని కోరుకోదు అని సూచిస్తుంది. ఈ విషయాన్ని గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు: లన్ య్యనాల ల్లాహు లుహూముహా వలా దిమాఉహా వలాకిన్ య్యనాలుహు త్తఖ్వా మిన్కుం (అల్ హజ్:38) అనగా మీ (బలిదానాల) మాసం గాని, రక్తం గాని నా వరకు చేరదు. కేవలం మీరు నాకు భయపడుతూ నా కోసం నిష్టాపరతను అవలంభించుటకు చేయు త్యాగమే నా వరకు చేరుతుంది. "

(లెక్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 151-152)

ఇది నిష్టాపరత యొక్క ప్రామాణికం. దీనినే అల్లాహ్ తాలా మన నుండి కోరుచున్నాడు. అల్లాహ్ తాలా యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మన నుండి కోరుచున్నాడు. నేటి కాలపు ఇమాం కూడ మన నుండి కోరుచున్నాడు. దీనిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే గుర్తుచేయడం జరిగింది. దానిని పొందాలనే లక్ష్యంతోనే రమజాన్ మాసంలో ఉపవాసాలను విధించడం జరిగింది.

మనలో ఎవరైతే నిష్టాపరతను పొందాలనే ఆలోచనలతో రమజాన్ మాసపు మిగిలిన రోజులను గడుపుతారో లేక గడుపుచున్నారో వారు అదృష్ట వంతులు. అల్లాహ్ తాలా ఇలాగే గడుపు భాగ్యమును మనకు కల్పించుగాకా! మనం మన ప్రతి వాక్యమును ప్రతి ఆచరణను అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగానే కొనసాగించుదుము గాకా!.

ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి, మీరు మసీహ్ మౌవూద్‌గా ప్రకటన చేశారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మీరు సయ్యద్ కాదుకాదా! అలాంటప్పుడు ఒక సయ్యద్ మీ బైఅత్ ఎలా చేయగలడు? అని ప్రశ్నించాడు. కొందరు సయ్యద్‌లు సయ్యద్‌లకు అత్యున్నత స్థాయిని కల్పించు వారు సయ్యద్‌లకు చాలా అసాధారణమైన ప్రతిష్టలున్నాయి. మరి సయ్యద్‌లు సయ్యదేతరుల బైఅత్ ఎలా చేస్తారు? అని నేడు కూడ ఇలాంటి ఆరోపణలు చేసేవారు ఉన్నారు. నేడు కొందరు అరబ్‌లలో కూడ ఇలాంటి ఆలోచనలే ప్రారంభమైనాయి. అనగా మసీహ్ మౌవూద్ అవతరించవలసి ఉన్నచో అరబ్‌లలో అవతరించాలి కాని అరబ్బేతరులలో ఎలా అవతరించగలడు? మేము ఎలా వారిని నమ్మాలి?. అని అంటు ఉంటారు. ఖుర్ఆన్ కరీంను చదువుతుంటారు కాని భావాన్ని గ్రహించరు. అందుకు తగిన సమాధానం ముందు నుండే ఖుర్ఆన్‌లో ఉన్నది. ఆ స్థాయిని నేను ఇస్తాను కాని మానవులు కాదని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. ఆ స్థాయిని ఎవరు పంచి ఇవ్వలేరు. మొత్తానికి వారు (అ) ఇలా తెలిపారు: " అల్లాహ్ తాలా శరీర ఆకృతిని చూసిగాని, లేదా జాతిని చూసి గాని సంతోషించదు. అతని దృష్టి ఎల్లప్పుడు ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం (అల్ హుజ్రాత్: 14) పైనే ఉంటుంది. అనగా అల్లాహ్ తాలా దృష్టిలో మీలో ఎవరైతే ఎక్కువ నిష్టాపరతను కల్గియుంటారో వారే ఎక్కువ మహోన్నతులు. అంతేగాని నేను సయ్యద్‌ను, నేను మొగల్‌ను, నేను పఠాన్‌ను, నేను షేక్‌ను అనేవి కేవలం అప్రయోజాలు మాత్రమే. ఒకవేళ తన జాతి గొప్పదని గర్వించినచో అట్టి గర్వము వ్యర్థమైనదే. మరణించిన తరువాత జాతులన్ని కనుమరుగు అవుతుంటాయి. దేవుని దృష్టిలో జాతులకు, తెగలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఏ వ్యక్తి కూడ తాన ఉన్నత వంశం వలన మోక్షాన్ని పొందలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా రజితో ఇలా అన్నారు. ఓ ఫాతిమా! రజి నీవు ఒక ప్రవక్త కుమార్తెవు అని గొప్పగా భావించుకోకుము. దేవుని దృష్టిలో జాతులకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. " కావున హజ్రత్ ఫాతిమా రజికే అలా ఉపోద్ఘాతం చేసినచో, ఇలా ప్రవచించినచో ఇతరుల పరిస్థితి ఏమిటి?. తెలిపారు: " అక్కడ లభించే స్థాయి నిష్టాపరతకు అనుగుణముగా లభిస్తాయి. ఈ జాతులు ఈ తెగలు ప్రపంచపు గుర్తింపు కొరకే. అల్లాహ్ తాలాకు వాటితో ఎలాంటి సంబంధం లేదు.

నిష్టా పరత వలనే దేవుని పట్ల ప్రేమాభిమానాలు కల్గుతాయి. నిష్టాపరతయే

ఉన్నత స్థాయిని చేకుర్చుటకు కారణమవుతుంది. ఒకవేళ ఒక వ్యక్తి సయ్యద్‌గా జన్మించి ఆ తరువాత క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించినచో, దేవుని ఆదేశాలను అపహాస్యం చేసినచో అలాంటి వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశస్థుడైనందున మోక్షాన్ని పొందగలడని, అతడు స్వర్గంలోకి ప్రవేశించునని ఎవరైన చెప్పగలరా?. ఇన్నద్దీన ఇందల్లాహి ఇస్లాము (ఆలే ఇమ్రాన్: 20) అల్లాహ్ తాలా దృష్టిలో స్వచ్ఛమైన ధర్మము మరియు మోక్షాన్ని ప్రసాదించునది కేవలం ఇస్లాం మాత్రమే. ఒకవేళ ఎవరైన క్రైస్తవుడైనచో, లేదా యూదుడైనచో, లేదా ఆర్యుడైనచో అంత మాత్రమున అతడు దేవుని దృష్టిలో గౌరవాన్ని పొందుటకు అర్హుడు కాలేడు. అల్లాహ్ తాలా జాతులను, తెగలను గాలికి వదిలివేశాడు. ఈ ప్రాపంచిక వ్యవస్థలు మరియు గుర్తింపు కోసమే ఈ తెగలున్నాయి. కాని మేము చాలా పరిశీలన దృష్టితో చూశాము. దేవుని సన్నిధిలో లభించే ఉన్నత స్థాయిలు నిష్టాపరత కారణంగానే లభిస్తాయి. నిష్టాపరుడే స్వర్గంలోకి ప్రవేశిస్తాడు. దేవుడు నిర్ణయించుకున్నాడు. దేవుని దృష్టిలో నిష్టాపరుడే గౌరవనీయుడు. మరల ఇలా తెలిపాడు: ఇన్నమా యతఖబ్బలు ల్లాహు మినల్ ముత్తఖీన (మాయిదాహ్: 28) నిష్టాపరుల కర్మలు మరియు దుఆలే ఆమోదించబడుతాయి. అంతేగాని మిన సయ్యిదీన కాదు. మరల నిష్టాపరులను గూర్చి ఇలా తెలిపాడు. మన్ యత్తఖిల్లాహ యజ్‌అల్లహు మఖ్‌రజ వ్వ యర్‌జుఖ్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబు (తలాఖ్: 3-4) అనగా నిష్టాపరుడు అన్ని కష్టాల నుండి దూరం చేయబడుతాడు. అతనికి అంతు చిక్కని మార్గాల నుండి సంపదలు చేకూర్చబడుతాయి. ఇప్పుడు చెప్పండి! ఈ వాగ్దానం నిష్టాపరులతో చేయబడిందా? లేదా సయ్యద్‌లతో చేయబడిందా?. మరల ఇలా తెలిపారు: నిష్టాపరులే అల్లాహ్ తాలా యొక్క మిత్రులు. ఈ వాగ్దానం కూడ సయ్యద్‌లను గూర్చి చేయబడలేదు. స్నేహతత్వంను మించిన మరొక స్థాయి ఉంటుందా?. ఇది కూడ నిష్టాపరులకే లభించింది. కొందరు దైవమిత్రుత్వాన్ని ప్రవక్తుత్వంపై ప్రాధాన్యతనిచ్చారు. ప్రవక్త యొక్క స్నేహం అతని ప్రవక్తుత్వం కంటే గొప్పదని కూడ పేర్కొన్నారు. నిజానికి ప్రవక్తుత్వ ఉనికి రెండు అంశాలతో కూడి ఉంటుంది. ప్రవక్తుత్వం మరియు దైవ మిత్రత్వం. ప్రవక్తుత్వం ద్వారా అల్లాహ్ ప్రాణులకు ఆదేశాలను, ధర్మశాస్త్రమును అనుగ్రహిస్తాడు. దైవ మిత్రుత్వం అతనికి మరియు దేవుని మధ్య అనుబంధాన్ని ఏర్పరుస్తుంది.

అల్లాహ్ మరల ఇలా తెలిపాడు: జాలికల్ కితాబు రా రయిబ ఫీహి హుదన్ ల్లిల్ ముత్తఖీన్ (బఖ్రాహ్:3) అంతేగాని హుదన్ ల్లి స్సయ్యిదీన్ అని పేర్కొనలేదు. మొత్తానికి అల్లాహ్ తాలా నిష్టాపరతను కోరుకుంటున్నాడు. సయ్యద్‌లు ఇటు వైపు రావడానికి ఎక్కువ అర్హులు. ఎందుకనగా వారు నిష్టాపరుల వంశీయులు. అందుకే వారి బాధ్యత ఏమనగా, “ వారు నిష్టాపరతను అవలంభించుటకు ప్రయత్నించ వలెయును. అంతేగాని వారు సయ్యద్‌లు అయినంత మాత్రమున వారికి ఎలాంటి స్థాయి లభించదు. తెలిపారు: “ అందుకే వారి బాధ్యత ఏమిటనగా, వారు అందరి కంటే ముందుగా ముందుకు రావాలి గాని ఇది సయ్యద్‌ల హక్కు అని దేవునితో పోరాడకూడదు. దానిని అతడు కోరిన వారికి ఇచ్చుకొనును. జాలిక ఫజులుల్లాహి యూతిహీ మయ్‌షాహుఉ వల్లాహు జుల్ ఫజలిల్ అజీం (జుమా:5) ఇది ఎలాంటి వాధన అనగా ఇస్మాయిల్ సంతతికి ప్రవక్తుత్వం ఎందుకు లభించిందని యూదులు వాదిస్తుంటారు. వారికి తెలియనిదేమనగా తిల్‌కల్ అయ్యామ్ నుదావిలుహా బయినన్నాసి (ఆలే ఇమ్రాన్: 141) ఒకవేళ ఎవరైన దేవునితో పోరాడినచో అతడు ఖండించబడును. ” ఈ సూక్తి యొక్క అర్థమేమనగా, ఈ రోజులను అతడు మన మధ్యలో మార్పులు చేర్పులు చేస్తు ఉంటాడు. ఇది అల్లాహ్ తాలా నిర్ణయం. వారు ఇలా తెలిపారు: అల్లాహ్ తాలాతో పోరాడు వాడు ఖండించబడుతాడు. “ అతడు ప్రతి ఒక్కరిని ప్రశ్నించగలడు. కాని అతనిని ఎవరు ప్రశ్నించలేరు. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 343-345, ఎడిషన్ 1984)

మరల వారు తమ ప్రకటనలపై చేయబడు ఆరోపణలకు సమాధానం ఇస్తూ ఇలా తెలిపారు: “ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు మరియు వారు ప్రకటన చేసినప్పుడు ఆ సమయంలో కూడ ప్రజల దృష్టిలో చాలా మంది యూద పండితులు నిష్టాపరులుగా మరియు నిబద్ధత గలవారిగా చాలా ప్రాచుర్యాన్ని పొందినవారు కూడ ఉన్నారు. అంతమాత్రమున వారు దేవుని దృష్టిలో కూడ నిష్టాపరులే అని చెప్పలేము. అల్లాహ్ తాలా నిష్టాపరతను మరియు స్వచ్ఛతను కల్గియున్న నిష్టాపరులను గూర్చి ప్రస్తావించుతాడు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రకటనను వినగానే ప్రజలలో తమకు ఉన్నటు వంటి పేరు ప్రతిష్టలలో వచ్చే మార్పులను చూసి హుజూర్ (స) ప్రవక్తుత్వాన్నే తిరస్కరించారు. సత్యాన్ని స్వీకరించుటకు సహసించలేదు. ఇప్పుడు చెప్పండి! ప్రజల దృష్టిలో వారు కూడ నిష్టాపరులే. కాని వారి పేరు రీత్య నిజమైన నిష్టాపరులు మాత్రం కాదు.

తన గౌరవం మంటకలిసిన, వేలాది అవమానాలు ఎదురైనా, ప్రాణాలు పోయే స్థితి ఎదురైనా, ఆకలి దప్పికలతో అల్లాడుచున్నా కేవలం అల్లాహ్ కు భయపడుతూ సత్యాన్ని వీడకుండ నిర్భయముగా వాటినన్నింటిని భరించువాడే నిజమైన నిష్టాపరుడు. అంతేగాని ఒక వ్యక్తి నోటితో అన్నింటిని విశ్వసించి, నడవడిక రీత్య అనుకూలంగా లేకపోయినను, అసత్యము పలికనను, దొంగతనం చేసినను అతడు నిష్టాపరుడే అని నేటి మౌల్వీలు కోర్టులలో వివరించే భావం నిష్టాపరత యొక్క అర్థం ఏమాత్రం కాదు.” అనగా కేవలం ముసల్మానుడు అనిపించుకోవడం నిష్టాపరత కాదు. “నిష్టాపరతకు కూడ స్థాయిలు ఉంటాయి. ఎప్పటి వరకైతే ఆ స్థాయిలన్నింటిని మానవుడు అదిగమించడో అప్పటి వరకు అతడు నిష్టాపరుడు అనబడడు.

ప్రతి వస్తువును పూర్తి స్థాయిలో అధ్యాయం చేసినప్పుడే అది ప్రయోజన కారి అవుతుంది. ఒకవేళ ఒక వ్యక్తికి ఆకలి దప్పికలు వేస్తున్నచో ఒక సంచి నిండ రొట్టెలను ఒక చుక్క నీటిని ఇచ్చినచో అతని ఆకలి దప్పికలు తీరవు. ” మౌల్వీలు తమను తాము మేధావులుగా బహిర్గతం చేసుకుంటారు. అంతమాత్రమున వారు నిష్టాపరులు కారు. నిష్టాపరత ఆచరణల ద్వారా జనిస్తుంది. ఒకరిని మౌల్వీ అని పిలువడం వలన లేదా ఒకరు గొప్ప విద్యావంతుడు అయినందున అతనిని నిష్టాపరుడని అనలేము. తెలిపారు: “ ఒకవేళ ఒక వ్యక్తికి ఆకలి దప్పికలు వేస్తున్నచో అతనికి ఒక సంచి నిండా రొట్టెలను, కేవలం ఒక చుక్క మంచి నీటిని ఇచ్చినచో అతని ఆకలి దప్పికలు తీరిపోవు. అతనికి సరిపడునంత ఆహారం మరియు మంచినీరు సేకరించనంత వరకు అతని ప్రాణాలు నిలబడలేవు. నిష్టాపరత లక్షణం కూడ ఇదే. ఎప్పటి వరకైతే మానవుడు అన్ని కోణాలలో అనుకరించడో అప్పటి వరకు అతడు నిష్టాపరుడు కాలేడు. ఒకవేళ ఇలా కానిచో మనం ఒక అవిశ్వాసుడిని కూడ నిష్టాపరుడనే అనవలసి వస్తుంది. ఎందుకనగాన నిష్టాపరతకు చెందిన ఏదో ఒక సుగుణమైన అతనిలో తప్పకుండా ఉంటుంది.” ఏదో ఒక సత్కార్యము అతడు చేస్తుంటాడు. అంతమాత్రాన అతడు నిష్టాపరుడు కాలేడు. “ అల్లాహ్ తాలా ఎవరిని కూడ పూర్తి అంధాకారంతో పుట్టించలేదు. ” కేవలం అన్ని రకాల చెడులతోనే అవిశ్వాసులను పుట్టించలేదు. వారిలో ఒకటో రెండో మంచి గుణాలు కూడ ఉంటాయి. “కాని నిష్టాపరత యొక్క ఈ కొద్ది ప్రామాణికం ఒక అవిశ్వాసిలో ఉన్నచో అది అతనికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. ప్రయోజనం పొందడం కోసం మనస్సు తేజస్సుతో వెలుగొందునంత చాలా ప్రామాణికం అవసరం. ” ముందుగా తెల్పినట్లుగా వారు దేవుని హక్కులను చెల్లించువారు కావలెను, దేవుని దాసుల హక్కులను కూడ చెల్లించు వారు కావలెను. అన్ని రకాల ప్రత్యేక సుగుణాలు వారిలో ఉండాలి. తెలిపారు:“ దేవుడు సంతృప్తి చెందాలి. అన్ని రకాల చెడుల నుండి మానవుడు దూరం ఉండాలి. చాలా మంది ముసల్మానులు మేము ఉపవాసాలు ఉండము, నమాజ్‌లు చేయము, వంటి వాటిని గూర్చి చెప్పుకుంటారు. అంత మాత్రమున వారి మాటల వలన వారు నిష్టాపరులు కాలేరు. నిష్టాపరత అనేది వేరు. ఎప్పటి వరకైతే మానవుడు అల్లాహ్‌కు ప్రాధాన్యతను ఇవ్వడో, అదే విధముగా అన్ని బంధుత్వాలను అవి రక్తసంబంధీకులే అయినను, మిత్రులైనను, నగరానికి చెందిన ప్రముఖులైనను దేవునికి భయపడుతూ వాటిని వీడి అల్లాహ్ తాలా కొరకు అన్ని రకాల అవమానాలను భరించుటకు సిద్ధముగా లేనంత వరకు అతడు నిష్టాపరుడు కాలేడు. ఖుర్‌ఆన్ కరీంలో గొప్పగొప్ప వాగ్దానాలు నిష్టాపరుల కోసం చేయబడ్డాయి. వారు తమ శక్తి సామర్థ్యములను దారపోసి దైవభీతిని ఆ స్థాయి వరకు చేర్చుకున్నారు. మానవ శక్తులు సహకరించినంత వరకు వారు నిష్టాపరతను అవలంభిస్తూనే వచ్చారు. చివరికి వారి శక్తులు కూడ ఓడిపోయాయి కాని వారు నిష్టాపరతను వీడలేదు. అందుకు వారు నిష్టాపరత కోసం శక్తిని ఇవ్వమని వారు దేవున్ని వేడుకున్నారు. ఈ విషయం ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ ద్వారా తెలుస్తుంది. ఇయ్యాక నఅబుదూ అనగా మేము మా శక్తి మేరకు ప్రయత్నించాము. ఎలాంటి అలసత్వంను ప్రదర్శించలేదు. ఇయ్యాక నస్తయీన్ అనగా ముందుకు నడవడానికి ఇంకా శక్తిని నీ నుండే యాచిస్తున్నాము. హాఫిజ్ అనే ఒక కవి ఇలా పలికాడు:

”مابداں منزل عالی نتوانیم رسید ہاں اگر لطفِ شما پیش نہد گامے چند“

అనగా నీ దయాదాక్షణాలు తోడు లేకున్నచో మేము ఆ ఉన్నతమైన స్థాయికి చేరలేము.

కావున ఇక్కడ బాగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, దేవుని దృష్టిలో నిష్టాపరుడు కావడం వేరు విషయం. మానవుని దృష్టిలో నిష్టాపరుడు కావడం వేరు విషయం. మసీహ్ అలైహిస్సలాం సమయంలో వ్యతిరేకుల కూటములు ఏర్పడడానికి గల కారణం యూదులలో కొందరిని సాధారణ ప్రజానీకం నిష్టాపరులుగా భావించే వారు. అందుకే వారు వ్యతిరేకించారు. ఒకవేళ వారు వ్యతిరేకించనిచో ఈ వ్యతిరేకుల

కూటములే ఏర్పడేవి కావు. ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ పరిస్థితులు ఈ విధముగానే ఉండేవి. మోసం, లోభితనం, ప్రదర్శనకారితనం, పేరు ప్రఖ్యాతలు, ఒకరికొకరు సిఫారిస్సులు చేసుకోవడం వంటివి ఉండేవి. అవే వారిని సత్యాన్ని స్వీకరించకుండా అడ్డుకున్నాయి. మొత్తానికి విషయమేమనగా నిష్టాపరత అనేది చాలా కష్టమైన పని. ఎవరికైతే అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడో అందుకు తోడుగా సంకేతాలను కూడ చూపెడుతాడు. వాస్తవం ఏమిటనగా, సత్యం బహిర్గతమైనప్పుడు దానిని అనవసరంగా తిరస్కరించువారు, ఆధారాలను, సహజత్వంను మరియు దేవుని సంకేతాలను దాటవేయువారు ఎన్నడు నిష్టాపరులు కాగలరు. వాస్తవం ఏమిటనగా, సత్యం బహిర్గతమైనప్పుడు దానిని అనవసరంగా తిరస్కరించువారు, ఆధారాలను, సహజత్వంను మరియు దేవుని సంకేతాలను దాటవేయువారు ఎన్నడు నిష్టాపరులు కాగలరు. వారు ఎన్నడు నిష్టాపరులు కాలేరు. నిష్టాపరత కోసం తలక్రిందులు కావలసి ఉంటుంది. ”

మరల తమ అవతరణ ఉద్దేశమును గూర్చి ఇలా తెలిపారు: “ప్రపంచంలో ఎన్నడైనా ఇలా జరిగిందా?. ఒక వ్యక్తి 24 సంవత్సరాలుగా రాత్రివేళ పన్నాగాలు పన్నుతూ ఉదయం వేళ దేవుని వైపు సూచించుకుంటూ తనపై ఈ దైవ వాణి, ఈ సువార్త వాణి అవతరించిందని ప్రకటిస్తూ వచ్చినా కూడ అల్లాహ్ తాలా అతనిని శిక్షించకుండా ఉన్నాడా?. ఇలా జరిగినచో ప్రపంచంలో అంధాకారం రాజ్యమేలుతుంది. ప్రాణులు నాశనమైపోతారు. నిష్టాపరుడు ఒకే ఒక్క విషయంతో ప్రయోజనం పొందగలడు. ఇక్కడ వేలాదిగా ఉన్నాయి. అవి కాదని కాలం కూడ పిలుస్తుంది. అహ్దీస్ మిన్‌కుం మిన్ కుం అని పిలుస్తుంది. అన్నూర్ అధ్యాయంలో కూడ మిన్‌కుం అనే లిఖించబడింది. క్రూరమైన మనస్థత్వం మరియు పశువుల వలే జీవితం జీవిస్తున్నవారు కూడ వేరుగా ఉన్నారు. శతకం ప్రారంభం కూడ సంస్కర్త రావలెనని ఎదురు చూస్తుంది. ఆ సమయం దాటి 22 సంవత్సరాలు అవుతుంది. ” ఈ విషయం తెల్పుచున్న సమయం నాటికి. అప్పుడు తెలిపారు. “ సూర్యచంద్రులకు గ్రహాలు పట్టాయి. తావూన్ కూడ వ్యాపించింది. హజ్‌యాత్ర కూడ బందు చేయబడింది. వీటన్నింటిని చూసికూడ నేడు ప్రజలు విశ్వసించడం లేదు. అలాంటప్పుడు వారిలో నిష్టాపరత ఉన్నదని మనం ఎలా చెప్పగలము. ” ఇది అన్యులకు సమాధానం ఇస్తున్నారు. వారు తమను తాము నిష్టాపరులని, సత్కార్యములు చేయువారని తెల్పుకొనుచు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అవిశ్వాస ఫత్వాలు జారి చేసేవారు. ఆ విధముగా ప్రజలను కూడ రెచ్చగొట్టేవారు. వారిని కూడ చెడగొట్టేవారు.

మరల ఇలా తెలిపారు: “ మేము పదే పదే తెలిపాము. రండి! మీలో ఎవరు ప్రశ్నించాలని భావిస్తున్నారో వచ్చి ప్రశ్నించండి. అంతేగాని ఖుర్ఆన్ షరీఫ్ ఒకటి బోధిస్తుండగా మీరు మరొకటి బోధించినచో చెల్లదు. అట్టి బోధనలకు భిన్నముగా వాదించకూడదు. మసీహ్ శరీరంతో ఆకాశం నుండి దిగివస్తాడని నమ్ముతారు. కాని వారు ముందుగా ఆకాశంపైకి ఎక్కినప్పుడే అది సరైన విశ్వాసం అని నమ్మబడుతుంది. ఖుర్ఆన్ మసీహ్ మరణించాడని తెల్పుతుంది. కాని వీరు మాత్రం మసీహ్ పైకప్పును చీల్చుకుంటూ ఆకాశంపైకి చేరుకున్నాడని ప్రచారం చేస్తున్నారు. దీని పేరే నిష్టాపరతయా?. వాస్తవాన్ని వీడి కల్పితాలను నమ్మడమే నిష్టాపరతయా?. నిజమైన నిష్టాపరత ఖుర్ఆన్‌లో గలదు. నిష్టాపరులు ఏయే పనులు చేశారో చూడండి.”(మల్ఫూజాత్ సంపుటి 7, పుట73-76, ఎడిషన్ 1984)

నిష్టాపరతను గూర్చి జమాఅత్ సభ్యులకు ఉపదేశిస్తూ మరల ఇలా తెలిపారు: “ నిష్టాపరులపై దేవుని తేజస్సు పడుతుంది. వారు దేవుని నీడలో ఉంటారు. అందుకు కావలసింది స్వచ్ఛమైన నిష్టాపరత. అందులో షైతాన్‌కు భాగం ఉండకూడదు. అలా కానిచో అన్యారాధనను దేవుడు ఇష్టపడడు. ఒకవేళ ఒక్క భాగం కూడ షైతాన్‌ది ఉన్నచో అది మొత్తం షైతాన్‌దే అని దేవుడు అంటున్నాడు. .... మేము మా జమాఅత్ సభ్యులకు తెల్పునదేమనగా, కేవలం నమాజ్ మరియు ఉపవాసాలను పాటిస్తూ మీరు గర్వించకండి. లేదా పెద్ద పెద్ద తప్పులు ఉదాహరణకు వ్యభిచారం, దొంగతనం, వంటివి చేయడం లేదని గర్వించకుడు. ఇలాంటి సద్గుణాలు ఇతర జాతుల వారిలో మరియు అన్యారాధులలో కూడ ఉంటాయి. ” అనగా వారు కూడ ఇలాంటి తప్పులు చేయ్యరు. “నిష్టాపరత చాలా సూక్ష్మమైనది. దానిని పొందుటకు ప్రయత్నించుము. దేవుని వైభవాన్ని మనస్సులోనింపుకొనుము. ఎవరి కర్మలలో ఏ కొద్ది ప్రదర్శనకారి ఉన్నా కూడ అల్లాహ్ తాలా వారి కర్మలను వారివైపే త్రిప్పి వారి మొఖంపైనే కొడుతాడు. ” ప్రదర్శనకారి కోసం కర్మలు చేయకూడదు. “నిష్టాపరత చాలా కష్టమైన పని. ఉదాహరణకు ఎవరైన నిన్ను నా పెన్ను ఎందుకు దొంగిలించావు అని అడిగినచో నీవు ఎందుకు కోపగించుకుంటావు?. ” చిన్న మాట. ఎవరైన నిన్ను నీవు నా పెన్నును ఎందుకు దొంగిలించావు అని అడిగినచో అందుకు మీరుఎందుకు కోపగించుకుంటారు. ఇది నిష్టాపరుల లక్షణం కాదు. సహనంను, ఓర్పును చూపించాలి. తెలిపారు: “నీవు దేవుని కోసం ఓర్పు పట్టుము.” కోపగించుకోకుండా ఉండవలసింది. నీ ఆత్మ సత్యవంతమైనది కాదు.” సత్యం వైపు నీ అడుగులు లేవు. “ ఎప్పటి వరకైతే మానవుడు అనేక రకాల మరణాలను స్వీకరించడో అప్పటి వరకు అతడు నిష్టాపరుడు కాలేడు. మహత్యములు, అద్భుతాలుకూడ నిష్టాపరత యొక్క భాగాలే. అసలైనది నిష్టాపరత. అందుకే మీరు దైవవాణులు, సత్య స్వప్నాల వెనుక పడకుము. కేవలం నిష్టాపరతను పొందుటకు ప్రయత్నించుము. ” అంతేగాని ఫలాన వ్యక్తిపై దైవవాణి అవతరించింది. ఫలాన వ్యక్తి సత్య స్వప్నాని చూశాడు ఇదే వారి నిష్టాపరత అని భావించకుము. “ నిష్టాపరుల దైవవాణులు సరైనవై ఉంటాయి. ఒకవేళ నిష్టాపరతయే లేనిచో దైవవాణులు కూడ నమ్మశక్యం కావు. వాటిలో షైతాన్ భాగం ఉంటుంది. ఒకరి నిష్టాపరతను వారి దైవవాణుల ద్వారా అంచనా వేయకుము. అతని దైవవాణులను అతని నిష్టాపరత స్థితిని బట్టి చూడుము. అప్పుడు అర్థమవుతుంది. అన్ని వైపుల నుండి దృష్టి మరల్చుకొని ముందుగా నిష్టాపరత అనే మార్గాన్ని దాటుము........ ఎంత మంది ప్రవక్తలు వచ్చారో అందరి ఉద్దేశం కేవలం నిష్టాపరత మార్గంను చూపించడం. ఇన్ అవ్‌లియాఉహూ ఇల్లలల్ ముత్తఖూన్ (అన్‌ఫాల:35) కాని పవిత్ర ఖుర్ఆన్ నిష్టాపరతకు చెందిన సూక్ష్మ మార్గాలను కూడ తెల్పుతుంది. సంపూర్ణ ప్రవక్త సంపూర్ణ సమాజాన్ని కోరుకుంటున్నారు. ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యాన్. సల్లల్లాహు అలైహి వసల్లం. అందుకు కారణం ఆc హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తుత్వ మహాత్యములన్నియు పూర్తి గావించబడ్డాయి. ప్రవక్తుత్వ మహత్యములు పూర్తి గావడంతో పాటు ప్రవక్తుత్వం కూడ ముగిసింది. కావున ఎవరైతే దేవుని సంతోష పర్చాలని భావిస్తారో, మహత్యములను, చూడాలనుకుంటారో, అద్భుతాలను చూడాలనుకుంటారో అతడు కూడ తన జీవితాన్ని మహెూన్నతముగా తీర్చిదిద్దుకోవాలి. చూడండి! పరీక్షలు వ్రాసేవారు, కష్టపడుతూ బక్కచిక్కి అనారోగ్యంనకు గురై బలహీనపడిపోతుంటారు. నిష్టాపరతతో కూడిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం కోసం అన్ని రకాల కష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలి. మానవుడు ఈ మార్గంలో అడుగులు వేసినప్పుడు షైతాన్ అతనిపై చాలా దాడులు చేస్తుంది. కాని ఒక స్థాయికి చేరుకున్న తరువాత షైతాన్ కూడ ఆగిపోతుంది. ఆ స్థితి మానవుని కల్పిత జీవితంపై మరణం సంభవించిన స్థితి. అప్పుడు అతడు దేవుని నీడలో చేరుతాడు. ....సారంశమేమనగా, మన బోధనలేమనగా, మానవుడు సాధ్యమైనంత వరకు తన శక్తి సామర్థ్యములను దైవ మార్గంలో ఖర్చుచేయాలి. ”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 301-302, ఎడిషన్ 1984)

వివిధ కోణాలలో హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు చేసిన ఉపదేశాలలో కొన్నింటిని నేను మీ ముందు ప్రవేశపెట్టాను. తద్వారా మనకు నిష్టాపరత యొక్క అర్థం, దాని నిగూడ పరిజ్ఞానం తెలుస్తుంది. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మనం వారి జమాఅత్‌లో చేరినందున నిజమైన నిష్టాపరత స్ఫూర్తి అర్థం చేసుకొని అందుకు అనుగుణముగా నడుచుకొను వారముకావలెను. రమజాన్ మాసపు మిగిలిన రోజులలో సాధ్యమైనంత వరకు నిష్టాపరత వాస్తవికతను అర్థం చేసుకుంట, దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహాన్ని ప్రసాదించుగాకా!.

| అహ్దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

**సూర్యచంద్రులు, ఇతర గ్రహాలు నక్షత్రాల ప్రభావం భూమండలంపై మరియు భూనిర్వాసులపై ఏదో విధముగా పడుతుందని నిరూపించ బడింది. కాని గ్రహణ సమయంలో గర్భిణి మహిళ కత్తిని పట్టుకున్నా, ఏదైన పని చేసిన లేదా ఆసమయంలో పడుకున్నా, పడుకోకపోయినా వంటివాటికి ఈ గ్రహణానికి ఎలాంటి సంబంధం లేదు. ఇది కేవలం ఒక మూడనమ్మకం మాత్రమే.**

**వైద్య పరంగా చూసినచో మానవుని ప్రాణాలను కాపాడడం కోసం మానవ శరీరంలో పంది గుండెను అమర్చడం కూడ ప్రాణాపాయ స్థితిలోనే జరుగుతుంది. ఇది సమంజసమే. ఇందులో ఎలాంటి నిషేదం లేదు.**

ప్రశ్న: ఒక మహిళ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి తఫ్సీర్‌లో పేర్కొనబడిన ఉపదేశాన్ని అనగా చంద్రగ్రహణం గర్భిణి మహిళలపై చూపించే ప్రభావానికి చెందిన ఉపదేశాన్ని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి పంపిస్తూ, గర్భిణి మహిళలను గ్రహణ సమయంలో నిద్రపోకూడదు, కత్తి పట్టుకోకూడదు వంటి ఆంక్షలతో సమాజంలో కొందరు భయపెడుతుంటారు. దీని వాస్తవం ఏమిటి? అని ప్రశ్నించింది. (ఈ ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 10 మార్చి 2021నాటి తమ లేఖలో ఈ విధముగా సమాధానంను ఇచ్చారు.)

సమాధానం: అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా తెల్పినాడు. అతడే తన ఆదేశంతో సూర్యచంద్రులను, గ్రహాలు నక్షత్రాలను మానవునికి సేవ చేయడం కోసం నియమించాడు. అందుకే ఆయా ఖగోళ గ్రహాల నుండి వెలువడే కిరణాలు, కణాలు వివిధ రకాలుగా భూమండలంపై మరియు భూమండలంపై ఉన్నటు ప్రతీదానిని ఎన్నో విధాలుగా ప్రభావితం చేస్తాయి. సాధారణ రోజులలో మనం సూర్యుడిని నేరుగా చూసినచో మన చూపుపై చెడు ప్రభావం అధికంగా పడదు. కాని సూర్యగ్రహణ సమయాలలో మరికొన్ని సమయాలలో సూర్యున్ని చూసినచో మనం చూపునే కోల్పోయే ప్రమాదం ఉటుంది.

అదే విధముగా మనం పరిక్షించి చూసినచో సూర్య కిరణాలు ఎన్నో రకాల అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయనే విషయాన్ని గ్రహించవచ్చును. అంతేగాకా పువ్వులు, ఫలములు, కూరగాయలు, పంటలపై కూడ అనేక రకాలుగా ప్రభావితాన్ని చూపిస్తాయి. చంద్రుని వెన్నల పండ్ల తియ్యదనానికి మరియు అనేక రకాల కూరగాయలు, పువ్వులు, ఫలములపై కూడ ప్రభావాన్ని చూపుతుంది.

ఇప్పటి వరకు చేసిన పరిశోధనలు చంద్రగ్రహణం గర్భిణి మహిళలపై ప్రభావాన్ని చూపుతుందనే ఆంశాన్ని ఖండిస్తూనే వచ్చాయి. కాని చంద్రుని వెన్నల మానవుని నిద్రపై తప్పకుండా ప్రభావాన్ని చూపుతుందనే అభిప్రాయాన్ని శాస్త్రవేత్తలు విశ్వసించసాగారు. అదే విధముగా సూర్యుని నుండి వెలువడే ఒక ప్రత్యేకమైన neutrinos అనే పేరుగల లక్షలాది కణాలు మానవుని శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరంలో ఉన్నటు వంటి కణాలు కూడ ఆయా కణాలను అంతర్లీణం చేసుకోవడం వలన ఒక నూతన రూపాన్ని దాలుస్తాయి. కాని ఆ మార్పు వలన మానవుని శరీరంపై గాని గర్భిణి మహిళల పిండంపై గాని ఎలాంటి చెడు ప్రభావాన్ని చూపదు.

మానవ పరిజ్ఞానం మరియు శాస్త్రవేత్తల పరిశోధనలు అల్లాహ్ తాలా యొక్క అపార విజ్ఞానం ముందు నామమాత్రపు స్థాయిని కల్గియుంటాయి. అంతేగా కుండా శాస్త్రవేత్తల పరిశోధనలు కూడ కాలానుగుణముగా మారుతుంటాయి. నేటి కాలంలో గత పరిశోధనలలో చాల వరకు మార్పు చేర్పులు కూడ చేశారు. ఈ క్రమంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా ఇలా తెల్పినారు: " నిజానికి చూసుకున్నచో రాత్రింభవళ్ళు అనేవి ఖగోళ గ్రహాల మార్పు చేర్పుల ప్రభావానికి మారు పేరు. కాని ఇవియే గాకుండా సూర్యచంద్రులు, నక్షత్రాల ప్రభావాలు కూడ ఉన్నాయి. వాటి నుండి వెలువడే ప్రభావాలు ప్రపంచంపై పడినప్పుడు కంటికి కనిపించే కిరణాల రూపంలోనే గాకుండా ఇతర విధానాల ద్వారా కూడ అవి మానవునిపై ప్రభావాన్ని చూపుతాయి. ఉదాహరణకు విద్యుత్తు, ఆయిష్కాంత ప్రభావాలు. ఇవియే గాకా ఇలాంటి మరెన్నో ప్రభావాలు కూడ ఉన్నాయి. శాస్త్రవేత్తలు ప్రతీ రోజు వాటిని కనిపెట్టుచున్నారు. కాని మరికొన్నింటిని బహుశా వారు ఎన్నడు కూడ కనిపెట్టక పోవచ్చును. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 138)

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు కూడ తమ రచనలలో పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించి సూర్యచంద్రులు, నక్షత్రాలు, గ్రహాలు, భూమండలంపై నివసించే ప్రాణులపై పడే ప్రభావాలను గూర్చిన ఆంశంను గూర్చి ఎంతో వివరణాత్మకముగా పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హుజూర్ అలైహిస్సలాం తోహఫ గోల్డవియాలో ఈ విధముగా పేర్కొన్నారు: " మానవులు ఆలోచించినట్లుగా ఈ నక్షత్రాలు కేవలం ఆందం కోసమే సృష్టించబడడమే గాకుండా అవి ఒక ప్రభావాన్ని కల్గియున్నాయి. ఈ విషయాన్ని **వ జయ్యన్నా స్సమాఅ ద్దునియా బి మసాబీహ వ హిఫ్‌జన్** (హీమీమ్ సజ్దా:13) అనే సూక్తిలోని హిఫ్‌జన్ అనే పదం ద్వారా తెలుస్తుంది. అనగా ఈ ఖగోళ వ్యవస్థ పరిరక్షణలో నక్షత్రాలు కూడ పాత్రను పోషిస్తున్నాయి. దైవాధికారంలో ఎలాంటి ప్రమేయం లేని విధముగా మానవ శరీరంలో అన్న పాణియాలు, మందులు పోషిస్తున్న పాత్ర వలే అవి కూడ పాత్రను పోషిస్తున్నాయి. సర్వాధిరాకుడైన దైవం ముందు ఇవన్నియు ఒక విధముగా నిర్జీవాలే. దైవాదేశం లేనిచో ఇవి ఏమి చేయలేవు. వాటి ప్రభావాలు దేవుని ఆధీనంలో ఉన్నాయి. కావున నిజమైన మరియు సరైన విషయమేమనగా, నక్షత్రాలలో కూడ కొన్ని ప్రభావాలు ఉన్నాయి. అవి భూమండలంపై తమ ప్రభావాన్ని చూపుతుంటాయి. కావున ఈ భూమండలంపై మానవున్ని మించిన మూర్ఖుడు మరొకరు లేరు. ఎందుకనగా అతడు వంకాయ, నీలం, ఆకుపచ్చ, పసుపు పచ్చ రంగుల ప్రభావాన్ని విశ్వసించుతాడు గాని నక్షత్రాల ప్రభావాన్ని మాత్రం విశ్వసించడు. ఇవే సృష్టిలో ప్రప్రథమ కాంతిదివ్వేలు, మహాత్యముల ప్రతిబింభాలు. వీటి కోసమే అల్లాహ్ తాలా స్వయముగా హిఫ్‌జన్ అనే పదాన్ని ఉపయోగించాడు. తల నుండి కాళ్ళ వరకు మూర్ఖత్వంతో నిండియున్న ఈ మానవులు ఈ విజ్ఞానాన్ని అన్యారాధనతో కలుపుతారు. ప్రపంచంలో ఉన్నటు వంటి దేవుని సృష్ఠి ధర్మాన్ని గూర్చి వీరికి సరిగా తెలియదు. అతడు దేనిని కూడ వ్యర్థముగా, నిష్ప్రయోజనంగా మరియు ప్రభావ రహితముగా సృష్టించలేదు. నిజానికి అతడు ప్రతీది మానవుని కొరకే సృష్టించానని తెల్పుచున్నాడు. కావున ఆకాశంలో లక్షలాది నక్షత్రాలను నింపడం వలన వాటితో మానవునికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చుతుంది? అనే ఆంశానికి సమాధానం ఇప్పుడు చెప్పండి. వీటన్నింటిని మానవుని కోసమే సృష్టించానని తెలుపే దేవుని వాక్యం ఇవన్నియు ఒక ప్రత్యేక ప్రభావాన్ని కల్గియున్నాయని, ఆ ప్రభావాలు మానవుని జీవితం, మానవుని ఆచార వ్యవహారాలపై తప్పకుండా తమ తమ ప్రభావాలను చూపుతాయనే విషయం వైపు శ్రద్ధను చూపుతున్నాయి. ప్రారంభ కాలంలో భూమి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేది కాదు. కాని తరువాత దేవుడు నక్షత్రాల ప్రభావంతో దానిని అనుకూల యోగ్యముగా మార్చినాడని మన పూర్వ పండితులు కూడ పేర్కొన్నారు."

(తోహ్ఫ గొల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 282-283, అనుబంధం)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు కూడ ఈ ఆంశాన్ని గూర్చియే ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: "గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, కాంతి కిరణాలను వేరు వేరుగా చీల్చునట్టి స్పెక్ట్రమ్ అనే ఒక

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

పరికరం ద్వారా నేటి కాలపు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి ఫలాన గ్రహంలో ఫలాన ఖనిజాలున్నాయి, ఫలాన గ్రహంలో ఫలాన ఖనిజాలున్నాయి అని తెలుసుకున్నారు. కావున వీటి ద్వారా తెలుయనదేమనగా, కేవలం వెలుగే గాకుండా వెలుగుతో పాటు ఖనిజాల ప్రభావం కూడ భూమిపై పడుతుంది. వాటి వలన భూమండలంపై ఉన్నటు వంటి ప్రాణుల మేధస్సు మరియు శక్తులు అనేక రకాల ప్రభావాలకు లోనవుచున్నాయి. చంద్రుని వెన్నల ప్రభావాలు ఎన్నో రకాలుగా ప్రపంచంపై బహిర్గతమవుతుంటాయి. సాధారణముగా మన సమాజంలో ఉన్న నమ్మకం ఏమిటనగా, చంద్ర గ్రహణం పూర్తి అయిన తరుణంలో ఆ గ్రహణం గర్భిణి మహిళలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కావున ఇలాంటి సమయంలో గర్భిణి మహిళలు తమ తమ గదులలో నుండి బయటికి రారు. కొందరు దీనిని మూడనమ్మకం అని అంటారు కాని నేను ఈ విషయంపై చాలా లోతుగా పరిశీలించాను. ఫలితముగా చంద్ర గ్రహణం తరువాత ప్రసవించే మహిళలు ఎక్కువ ప్రసవ బాధలను అనుభవిస్తుంటారు. పైగా వారిలో అనేకులు చనిపోతుంటారు కూడ. గ్రహణ సమయంలో చంద్రున్ని చూసిన గర్భిణి మహిళలే ప్రసవ బాధలను అనుభవిస్తారా? లేక చూడకున్న కూడ వారిపై ఈ ప్రభావం పడుతుందా? అనే విషయాన్ని మాత్రం నేను ఖచ్చితముగా చెప్పలేను. కాని మొత్తానికి నేను ఎన్నో సార్లు ఈ ఇలాంటి అనుభవాన్ని చూశాను. మరియు ఇతరులకు తెలియజేయగా వారు కూడ తమ అనుభవంతో ఈ విషయాన్ని బలపర్చారు."

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 138–139)

మొత్తానికి సూర్యచంద్రులు, ఇతర గ్రహాలు నక్షత్రాల ప్రభావం భూమండలంపై మరియు భూనిర్వాసులపై ఏదో విధముగా పడుతుందని నిరూపించ బడింది. కాని గ్రహణ సమయంలో గర్భిణి మహిళ కత్తిని పట్టుకున్నా, ఏదైన పని చేసిన లేదా ఆసమయంలో పడుకున్నా, పడుకోకపోయినా వంటివాటికి ఈ గ్రహణానికి ఎలాంటి సంబంధం లేదు. ఇది కేవలం ఒక మూడనమ్మకం మాత్రమే.

ప్రశ్న: సున్నత్ మరియు నవాఫిల్ నమాజ్‌లలో మూడవ మరియు నాలుగవ రకాతులలో ఫాతిహా అధ్యాయముతో పాటు పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క కొన్ని సూక్తులను చదవడంను గూర్చి ఒక వ్యక్తి హుజూర్ అన్వర్ అయ్యహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నుండి మార్గదర్శకం చేయమని విన్నవించుకున్నారు. (హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 10 మార్చి 2021 నాటి తమ లేఖలో ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం: అహాదీస్ గ్రంథాలలో ఫర్జ్ నమాజ్‌లలోని కేవలం మొదటి రెండు రకాతులలోనే ఫాతిహా అధ్యాయముతో పాటు ఖుర్‌ఆన్ కరీం యొక్క కొన్ని సూక్తులను చదవడంను గూర్చి ఎంతో స్పష్టమైన ఆధారాలు మనకు లభిస్తాయి. అదే విధముగా హదీస్ గ్రంథాలలో ప్రత్యేకించి సహీ బుఖారీ, సహి ముస్లింలలో సున్నత్ మరియు నవాఫిల్ నమాజ్‌లకు చెందిన నాలుగు రకాతులలో ఫాతిహా అధ్యాయముతో పాటు ఖుర్‌ఆన్ కరీం యొక్క కొన్ని సూక్తులు తప్పకుండా చదవాలని స్పష్టీకరించబడలేదు.

ధర్మశాస్త్ర పండితులు (ఫుఖహా) కూడ ఈ అంశంలో భిన్నాభిప్రాయాలు కల్గియున్నారు. ఈ క్రమంలోనే మాలిక్ మరియు హంబల్ విధానాలను అనుసరించు వారు సున్నత్ మరియు నవాఫిల్ నమాజ్‌లకు చెందిన అన్ని రకాతులలో ఫాతిహా తరువాత ఖుర్‌ఆన్ కరీంకు చెందిన కొన్ని సూక్తులను చదువుతారు. హన్ఫీ మరియు షాఫిఇ విధానాలను అనుసరించువారు మూడవ మరియు నాలుగవ రకాతులలో ఫాతిహా అధ్యాయం తరువాత ఖుర్‌ఆన్ కరీం యొక్క సూక్తులను చదవరు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ఉర్రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా దృష్టిలో వారు కూడ తమ లేఖలో ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించారు. ఈ విషయంలో ఫర్జ్ మరియు సున్నత్‌లలో ఎలాంటి ఆంతర్యం లేదు. ఏ విధముగానైతే ఫర్జ్ నమాజ్‌ల యొక్క మొదటి రెండు రకాతులలోనే ఫాతిహా అధ్యాయంతో పాటు ఖుర్‌ఆన్ కరీం యొక్క కొన్ని సూక్తులను పఠించడం జరుగుతుందో అదే విధముగా సున్నత్‌మరియు నవాఫిల్ నమాజ్‌లలో కూడ మొదటి రెండు రకాతులలోనే ఫాతిహా అధ్యాయంతో పాటు ఖుర్‌ఆన్ కరీం యొక్క కొన్ని సూక్తులను చదవడం జరుగుతుంది. మూడవ మరియు నాలుగవ రకాతులలో కేవలం ఫాతిహా అధ్యాయం ఒక్కటే చదవబడును. నా అభిమతం కూడ ఇదే.

ప్రశ్న: ఒక మిత్రుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక ప్రవచనము " హజ్రత్ ఆదమ్ తన సృష్టియొక్క పూర్తి ప్రారంభదశలో ఉన్న సమయంలోనే నేను ఖాతమున్నబియ్యీన్‌ను " ఒకరి విశ్లేషణను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధికి పంపుతూ అట్టి ప్రవచనము ను గూర్చి వివరణ కోరాడు. అదే విధముగా ఆ అంశంను గూర్చి ఆ మిత్రుడు రెండు హదీస్‌లలను ఆధారముగా కోరారు. ( హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు 10 మార్చి 2021నాటి తమ లేఖలో ఈ విధముగా సమాధానం ఇచ్చారు. )

సమాధానం: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబీయ్యిన్ అనే అంశంను గూర్చి మరియు అసాధారణ, అత్యున్నత స్థాయిని గూర్చి తెలియజేయునట్టి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం ఈ విధముగా ఉన్నది. ఇన్ని ఇందల్లాహి మక్తూబున్ ఖాతమున్నబియ్యీన వ ఇన్న ఆదమ లమున్‌జదిలున్ ఫ తీనతిహీ (మిష్కాతుల్ మసాబిహ్ కితాబుల్ ఫజాయిల్ బాబ్ ఫజాయిలు సయ్యదిల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం) అనగా నేను అల్లాహ్ తాలా సన్నిధిలో ఆదమ్ (అలైహిస్సలాం) సృష్టికోసం మట్టిన కల్పబడుచున్న సమయం నుండి ఖాతమున్నబియ్యీన్‌ను. స్వయముగా హుజూర్ (స) ఉల్లేఖించిన హదీస్‌లో లౌలాక లమ్మా ఖలఖ్‌తుల్ అఫ్‌లాక (రుహుల్ మాఅని అజ్ అల్లామా ఆలూసీ భాగం 1, పుట 70 తఫ్సీర్ ఫాతిహా అధ్యాయం, దారుల్ అహ్‌యా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ ఎడిషన్ 1999) అనగా ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒకవేళ నీ జనన ఉద్దేశమే లేకున్నచో నేను ఈ ఆకాశాలనే సృష్టించేవాడిని కాదు. ఇందులో వారు తెల్పినటు వంటి ఆంతర్యమేమనగా, ఈ అహదీస్‌ల ద్వారా తెలియునదేమనగా ఒక లక్ష 24వేల ప్రవక్తలు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్‌గా నిర్ణయించబడిన తరువాతే వెలుగులోకి వచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ అత్యున్నత స్థాయికి చేర్చడానికే అల్లాహ్ తాలా భూమ్యాకాశాలను సృష్టించాడు. ఇది మంచిదే. ఈ విషయాన్ని గత పండితులు కూడ తెలియజేశారు. ఈ విషయం గత జమాఅత్ లెటరేచర్స్‌లో కూడ ఉన్నది.

కావున హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ఉర్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా దేవబంద్ స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ఖాసిం నానుత్వీ గారి ఒక ఆధారాన్ని సేకరించారు. అది ఈ విధముగా గలదు. " ముందుగా ఖాతమున్నబీయ్యీన్ యొక్క అర్థాన్ని తెలుసుకోవాలి. అప్పుడే దాని ఆంతర్యమును మనం అర్థం చేసుకోగలము. కాని సాధారణ ప్రజానీకం దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఖాతమున్నబియ్యీన్ అనగా హుజూర్ (స) గత ప్రవక్తలందరి తరువాత కాలంలో అందరి కంటే చివరిలో వచ్చారని అర్థం. అదే ధార్మిక పండితుల దృష్టిలో ముందు వచ్చారా? తరువాత వచ్చారా? అనే విషయానికి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. (కేవలం వారి స్థాయికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుంది.) మరల వారి స్థాయిని ప్రశంసిస్తూ వలాకిన్ రసూల్లాహి వ ఖాతమన్నబియ్యీన్ అని పేర్కొనడం జరిగింది. ఈ స్థితిలో ఎందుకు సరైనదిగా భావించబడుననగా, ఆం ఈ విశిష్టతను విశిష్టతలన్నింటి నుండి కొనియాడబడకుండా, వారి స్థాయి అత్యున్నత స్థాయిగా కీర్తించబడకుండా ఉన్నచో ఖాతమున్నబియ్యీన్ అనే పదానికి అర్థం అందరి కంటే చివరిలో రావడం అనే అర్థమే సరైనదవుతుంది. కాని ఇస్లాం పండితులలో ఏ ఒక్కరికి కూడ అభ్యంతరం లేని విషయమేమనగా, ...... ఒకవేళ తరువాత కాలంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ఏ ప్రవక్త అవతరించిన

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

కూడ హుజూర్ (స) గారి ఖాతమియ్యత్‌కు ఎలాంటి భంగం వాటిల్లదు. " అనే ఆంశంను వివరిస్తూ హుజూర్ రహ్మ ఇలా తెలిపారు: మన సిద్ధాంతం కూడ ఇదే. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవ సృష్టికి చెందిన బ్లూ ప్రింట్ సిద్ధమవుతున్న సమయంలో కూడ ఖాతమ్‌గానే ఉన్నారు. అప్పుడే సృష్టి ప్రక్రియ ప్రారంభించబడుచున్నది. సృష్టి సృష్టించబడుచున్నది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఆదమ్ ఇంకా తన రూపాన్ని దాల్చుకోకుండా మట్టిలో కదలాడుచున్న సమయంలో నుండే నేను ఖాతమున్నబియ్యీన్‌ను. ఎంత గొప్ప ఆంశం. ఖాతమియ్యత్ కాలం కంటే చాలా గొప్పది. కాలానికి పరిమితమైనది కాదు. ఖాతమ్ కంటే ముందుకూడ మరే ప్రవక్త ఆ ప్రవక్తకు సాటి లేకుండెను. తరువాత కూడ సాటిగల మరే ప్రవక్త కూడ రాలేదు . తరువాత రావలసియున్నచో శిష్యరికం అనే నిబంధన మేరకు వచ్చును లేనిచో రాలేదు. శిష్యుడిగా రావచ్చును గాని శిష్యరికం లేకుండా రాలేదు. పూర్వపు ప్రవక్తలపై కూడ వారి ప్రవక్తుత్వ ముద్ర గలదు. ఈ ఆంశాన్ని అర్థం చేసుకోవడానికి ప్రజలు ప్రయత్నించడం లేదు. చాలా గొప్ప ఆంశం ఇది. అ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ముసల్మానులు ఖాతం అని అంటారు. చాలా గొప్ప వైభవంతుడు. వారికి లభించిన స్థాయి గౌరవం మరే ప్రవక్త లభించలేదని కూడ అంటారు. అందుకు ఆధారం ఏమిటి? అని అడిగినచో. ఆ ఉలమాలను అడిగి చూసినచో వారి వద్ద అందుకు ఎలాంటి ఆధారం లభించదు. కాని వారికి ఆ విషయం ఎలా తెలిసింది?. ప్రపంచీకులకు ఆ విషయాన్ని ఏ విధముగా నిరూపించగలరు. ఇక్కడి పాశ్చాత్య దేశాలలో నిర్వహించబడే సమావేశాలలో ప్రజలు ఇందుకు మీ వద్ద ఏమైన ఆధారం ఉన్నదా? అని నన్ను కూడ అడుగుతుంటారు. అందుకు నేను అవును నేను మీ ముందు నిరూపించి చూపుతాను అని సమాధానం ఇస్తాను. అందుకు సమాధానంను తీసి చూపిస్తాను. ప్రపంచం మొత్తంలో అవతరించిన ప్రవక్తలందరిలో ఏ ఒక్క ప్రవక్త కూడ ఇతర ప్రవక్తలను బలపర్చినట్లుగా ఎక్కడా లేదు. దీపాన్ని పట్టుకొని అన్వేషించండి. అన్వేషించిన తరువాత నాకు చూపెట్టండి. ఒక్కరు కూడ అలా లేరు. ఆమంతు బిల్లాహి..... వ కుతుబుహి వ రుసులిహి లో ప్రవక్తలందరిని, సందేశ హరులందరిని తప్పకుండా విశ్వసించాలని ఆదేశించిన ప్రవక్త మా ప్రియతమ నాయకులు, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే. కావున బలపర్చు ముద్ర (అధికారం) ఎవరి చేతిలో ఉన్నది. హజ్రత్ అఖ్దస్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో కాకుండా మరెవరి చేతిలో ఉన్నదో చూపెట్టండి. దీనినే ఖాతమియ్యత్ అంటారు. ఈ ఖాతమియ్యత్ యొక్క ఉన్నతమైన, వైభవోపేతమైన ఆంశాన్ని పరిశీలించకుండానే మీరు కేవలం కాలానికి పరిమితమైన ఖాతమ్ పై వాదిస్తున్నారు. ఈ క్రమంలో మీరు ఏమి మాట్లాడుచున్నారో మీకు తెలియదు. కాలానుగూలమైన ఖతమ్ కు ఉన్నతమైన స్థాయి లేదు. కాని పవిత్ర ఖుర్ఆన్ తెల్పునట్టి ఖాతమ్ ఎంత ప్రశంసనీయమైనదనగా, అందుకు ఉదాహరణను ఈ ప్రపంచంలో మరేవ్వరు కూడ చూపించలేరు. ప్రయత్నించి చూడుము. నేను ప్రపంచం మొత్తానికి చెబుతున్నాను. నేను ప్రపంచంలో ఉన్నటు వంటి మతాలన్నింటికి చాలెంజ్‌ను ఇస్తున్నాను. ఒకవేళ మీ ప్రవక్తలలో ఎవరైన ఖాతమ్ ప్రవక్త ఉన్నచో వారు ఇతర ప్రవక్తలను బలపర్చినట్లుగా చూపించండి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరెవరు కూడ ఖాతమున్నబియ్యీన్ ప్రవక్త లేరు. ప్రవక్తలందరిని బలపర్చు వారు. కావున ఇక ముందు రోజులలో కూడ ఎవరైన అవతరించినచో హుజూర్ (స) బలపర్చకుండా రాలేరు. అందుకే వాస్తవరూపంలో మేము తెలియజేస్తున్నాము. ఉమ్మతి నబీ (సమాజ ప్రవక్త) అనగా భవిష్యవాణిలు చేయబడిన ఇమామ్ మహ్దీ మరియు మసీహ్ మౌవూద్‌లు అని అర్థం. వీరు కాకుండా మా దృష్టిలో మరెవ్వరు కూడ లేరు. ఎందుకనగా వారిపైనే ఆమోదిస్తున్నట్లుగా ముద్ర వేశారు. ఇమాం మహ్దీని కాకుండా మేము ఎప్పుడు ఇంకొకరిని ప్రవక్తగా ప్రకటించాము. వారే ఇమాం మహ్దీ మేము వారినే సమాజ ప్రవక్తగా స్వీకరిస్తున్నాము. "

(ములాకాత్ ప్రోగ్రాం, తేది 31, జనవరి 1994, ప్రచురించబడలేదు).

ఇక మిగిలిన విషయానికి వచ్చినచో అందుకు తగిన హదీస్‌ల ఆధారాలను మీరు అడిగారు. మిష్కాత్ లో ఉన్నటు వంటి హదీస్‌లో ఈ విధముగా ఉన్నది.

عَنِ الْعِرْبَاضِ بْنِ سَارِيَةَ رضی اللہ عنہ عَنْ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ: إِنِّي عِنْدَ اللهِ مَكْتُوبٌ: خَاتَمُ النَّبِيِّينَ وَإِنَّ آدَمَ لَمُنْجَدِلٌ فِي طِينَتِهِ وَسَأُخْبِرُكُمْ بِأَوَّلِ أَمْرِي دَعْوَةُ إِبْرَاهِيمَ وَبَشَارَةُ عِيسَى وَرُؤْيَا أُمِّي الَّتِي رَأَتْ حِينَ وَضَعَتْنِي وَقَدْ خَرَجَ لَهَا نُورٌ أَضَاءَ لَهَا مِنْهُ قُصُورُ الشَّامِ

అనగా హజ్రత్ అర్బాజ్ ఇబ్నే సారియా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు. ఆదమ్ (అలైహిస్సలాం) తనను సృష్టించబడు మట్టిలో ఉన్నన సమయం నుండే నేను అల్లాహ్ తాలా సన్నిధిలో ఖాతమున్నబియ్యీన్‌ను. మరల నేను మీకు తెల్పుచున్నాను. నా ఆంశం (అనగా నా జన్మను గూర్చిన వ్యవహార ప్రక్రియ) హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) గారి దుఆ మరియు హజ్రత్ ఈసా అలైహిస్సలాం గారి శుభవార్తలు మరియు నేను జన్మించు సమయంలో చూసిన నా తల్లి యొక్క స్వప్నంతో ముడిపడి యున్నది. ఆ కలలో నా తల్లి ముందు ఒక తేజస్సు కనిపించింది. ఆ తేజస్సు సిరియా దేశపు రాజభవనాలపై పడి వాటిని కూడ ప్రకాశింపజేసింది.

స్వయముగా ప్రవక్త (స) ఉల్లేఖించిన హదీస్ లౌ లాకా లమ్మా ఖలఖ్‌తుల్ అఫ్‌లాక ను అల్లామా ఆలూసి మరియు అల్లామా ఇస్మాయీల్ హఖ్ఖీలు తమ తఫ్సీరులో పొందుపర్చారు. మరోవైపు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై అల్లాహ్ తాలా ఇన్ని మఅల్ ఇక్రామి లౌ లాక లమ్మా ఖలఖ్‌తుల్ అఫ్‌లాకా అనే పదాలతో దైవవాణిని అవతరిపంజేశాడు. స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ విషయాన్ని తమ పుస్తకాలలో పొందుపర్చారు. తఫాసీర్‌లు మరియు హుజూర్ అలైహిస్సలాం గారి పుస్తకాల ఆధారాలు ఈ విధముగా ఉన్నాయి.

(1) రూహుల్ మాఅని అజ్ అల్లామా ఆలూసీ భాగం 29. పుట 306, తఫ్సీర్ సురతున్నబా సూక్తి 38, దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ ఎడిషన్ 1999.

(2)రూహుల్ బయాన్ అజ్ అల్లాహ్ హఖ్ఖీ బనూసో సంపుటి 6, పుట 24, తఫ్సీర్ సూరతున్ననూర్ సూక్తి 36, దారుత్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ఎడిషన్ 2004.

(3) తజ్‌కిరా పుట 525, ఎడిషన్ 4, ప్రచురణ రబ్వా.

(4) హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 102.

ప్రశ్న: ఒక మిత్రుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రసిహిల్ అజీజ్ గారి సన్నిధికి ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో ఆ మిత్రుడు " కొన్ని రోజుల క్రితం అమెరికాకు చెందిన డాక్టర్లు మానవుని ప్రాణాలను కాపాడడం కోసం అనారోగ్యముగా ఉన్నటువంటి వ్యక్తి శరీరంలో పంది గుండెను అమర్చారు. ఇలా చేయడం సరైనదా? " అని ప్రశ్నించారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రసిహిల్ అజీజ్ గారు 02, ఫిబ్రవరి 2022 నాటి తమ లేఖలో ఈ విధముగా సమాధానం ఇచ్చారు.

సమాధానం: నేను గతంలో కూడ ఒక సందర్భములో ఈ విషయాన్ని గూర్చి తెలిపాను. మానవుని ప్రాణాలను కాపాడు విషయానికి వచ్చినచో ఈ విధమైన వైద్య విధానంలో ఎలాంటి అభ్యంతరం ఉండదు. మద్యపానాన్ని కూడ ఇస్లాం నిషేదించింది. కాని మానవుని ప్రాణాలను కాపాడడం కోసం తయారు చేసే కొన్ని ఔషదాలలో దీని ఉపయోగానికి అనుమతి గలదు. ఎందుకనగా అది ప్రాణాపాయ స్థితి. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో పంది మాంసంను నిషేదించిన చోట ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఆ మాంసాన్ని ఉపయోగించవచ్చునని అనుమతించాడు.

కావున వైద్య పరంగా చూసినచో మానవుని ప్రాణాలను కాపాడడం కోసం మానవ శరీరంలో పంది గుండెను అమర్చడం కూడ ప్రాణాపాయ స్థితిలోనే జరుగుతుంది. ఇది సమంజసమే. ఇందులో ఎలాంటి నిషేదం లేదు.

పూర్వ కాలపు ఉలమాలు మరియు ధర్మశాస్త్ర పండితులు కూడ పంది మాంసం తినకూడదని తెలిపారు. కాని పంది వెంట్రుకలు, తోలు ను మాత్రం

(1957) హజ్రత్ సుహైల్ బిన్ సఅది రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఇఫ్తారీ త్వరగా చేసినన్ని రోజులు ప్రజలు లాభదాయకంగానే ఉంటారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 16 JUN 2022 Issue No. 24.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

వాడుకోవచ్చునని తెలిపారు. కొందరైతే పంది క్రొవ్వును కూడ తినవచ్చునని కూడ పేర్కొన్నారు. కాని మన దృష్టిలో సాధారణ స్థితిలో పందికి సంబంధించిన ఏ పదార్థాన్ని తినడం సమంజసం కాదు. ఈ విషయాన్నే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బఖ్రాహ్ అధ్యాయపు 174వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు. “ ఈ సూక్తిలో లహుముల్ ఖిన్జీర్ అనే పదం ను గూర్చి ధర్మశ్రాస్త పండితులలో భేదాభిప్రాయాలున్నాయి. అనగా లహంలో క్రొవ్వు ఉన్నదా ? లేదా? అని. ఇక నిఘంటువును అనుసరించి చూసినచో షహమ్ అనగా క్రొవ్వును లహమ్ నుండి వేరుగా భావిస్తారు. కాని విశ్లేషకులు మాత్రం లహమ్‌లో షహమ్ కూడ ఉన్నదని పేర్కొన్నారు. నిజానికి చూసినచో విశ్లేషకుల ఈ వాదన వారి అభిప్రాయం మాత్రమే. నిఘంటువు పరంగా చూసినచో ఈ సమస్య నమ్మదగినదిగా ఉంటుంది. అయినా కూడ నా దృష్టిలో పంది క్రొవ్వు కూడ సరికాదు. అందుకు తగిన ఆధారం కూడ నా వద్ద ఉన్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: మృతి చెందిన జంతువు క్రొవ్వు నిషేదం. పందిని నిషేదించిన ఆంశం మరియు చచ్చిన జంతువును గూర్చిన ఆంశంను ఒకే సూక్తిలో తెల్పడం జరిగింది. కావున రెండింటిని ఒకే ఆదేశముగా భావించబడును. కాని పంది తోలును ఉపయోగించుకోవచ్చును. ఎందుకనగా దానిని ఎవరు తినలేరు కూడ. ”

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 260, అన్నహల్ అధ్యాయం)

అదే విధముగా టూత్ బ్రెష్‌ను గూర్చి మీ అభిప్రాయం ఏమిటి? ఈ బ్రెష్‌ను ఎక్కువగా పంది వెంట్రుకలతోనే తయారు చేస్తారా? అనే ప్రశ్నకు సమాధానంను ఇస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: “ మా పరిశోధనలో తెలిన విషయమేమనగా బ్రెష్‌లన్నియు పంది వెంట్రుకలతో తయారు చేయబడవు. ఇక పోతే పంది వెంట్రుకల ఉపయోగంను చూసినచో ఇది ధర్మశాస్త్ర పరంగా అనుమతించబడింది. ఎందుకనగా భుజించబడే పంది మాంసంను నిషేదించడం జరిగింది. వెంట్రుకలను ఎవరు తినరు. ఒక పండితుడు పంది క్రొవ్వును కూడ ఉపయోగించుకోవచ్చు అని కూడ తెలిపారు. ఎందుకనగా పంది మాంసం నిషేదించబడింది కాని క్రొవ్వును కాదుకదా? అని ఆధారం చూపారు. కొందరు ధర్మశ్రాస్త పండితులు ఇది ఈ ఫత్వా ఇచ్చే పండితుని వాక్యము కాదు. కాని వారు చేసిన వాధన మాత్రం సరికాదు అన్నారు. భాష పరంగా వారికి పొరపాటు జరిగింది. ఎందుకనగా లహంలోనే క్రొవ్వు కూడ ఒక భాగం. దానిని వారు వేరుగా భావించారు.

(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, సంచిక 6, సంపుటి 16, తేది 17 జులై 1928, పుట 7)

యూద మతంలో కూడ పంది మాంసాన్ని, క్రొవ్వును తినడంను నిషేదించారు. కాని మానవుని ప్రాణాలు కాపాడడం ప్రథమ కర్తవ్యం. అందుకే నేటి కాలపు యూద పండితుల దృష్టిలో పంది గుండెను అమర్చడం యూదుల అహార నిబంధనలకు ఏ విధముగాను భిన్నము కాదు.

అదే విధముగా నేటి కాలపు కొంత మంది ముసల్మాను పండితులు కూడ ఒకవేళ అనారోగ్యపరంగా మానవ జీవితం అంతరించిపోతున్నచో లేదా అతని ఏదేని శరీర భాగం పనిచేయక పోయినచో, వ్యాధి విస్తరించుచున్నచో, తీవ్రరూపంను దాల్చుతున్నచో లేదా శరీరానికి తీరని నష్టాన్ని కల్గించుచున్నచో అట్టి స్థితిలో పంది గుండెకు చెందిన నాళాలను మానవునికి అమర్చవచ్చునని ఫత్వాలు జారి చేశారు.

(జహీర్ అహ్మద్ ఖాన్ , మురబ్బి సిల్‌సిలా, ఇంచార్జ్ షోఅబా రికార్డ్ దఫ్తర్ పి. ఎస్ లండన్).

(అల్ ఫజల్ పత్రిక 6 మే 2021 కృతజ్ఞతలతో)

సమాప్తం

( 1వ పేజి తరువాత)

వీటినన్నింటిని వీడుము. హజ్రత్ ఆధమ్ అలైహిస్సలం నుండి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ప్రతి జాతిలో ఎంత మంది అవతార పురుషులు అవతరించారో వివరముగా తెలుపుము. ఒకవేళ నీవు తెల్పినచో నేను కూడ సంస్కర్తల పేర్లను వివరించెదను. వాస్తవము ఏమిటనగా ఒక విషయంను గూర్చి మనకు తెలియనంత మాత్రమునే ఆ వస్తువు లేదని వాదించుట సబబు కాదు. అంతేగాకా ఈ సమాజపు చివరి సంస్కర్త మసీహ్ మౌవూద్ నామముతో చివరి కాలంలోనే అవతరించుననే అభిమతం కూడ ఈ సమాజ ప్రియులలో గలదు. ఇప్పుడు పరిశీలించ దగిన విషయం ఏమిటనగా ఇది చివరి కాలమా? కాదా?. యూదులు, క్రైస్తవులు ఇదే చివరి కాలమని విశ్వసించుతున్నారు. కావలసినచో మీరు వారిని అడిగి తెలుసుకొనుము. ప్లేగ్ వ్యాది వ్యాపిస్తున్నది, భూకంపాలు వస్తున్నాయి, ప్రతి విపత్తు వినాశనంను సృష్టిస్తున్నది. అయినా కూడ ఇది చివరి కాలం కాదా?. ఇస్లాం సజ్జనులు కూడ దీనినే చివరి కాలంగా పరిగణించ సాగిరి. 14 శతాబ్ధము నుండి కూడ 23 సంవత్సరములు గడిచిపోయినవి. ఇదే మసీహ్ మౌవూద్ కాలమని నిర్ధారించుటకు ఈ విపత్తులే గట్టి నిదర్శనములు. నేను ఒక్కడినే ఈ శతాబ్దపు ప్రారంభములో వాగ్దానము చేసాను. అంతేగాకా నేను వాగ్దానము చేసి కూడ సుమారు 25 సంవత్సరాలు గడిచినవి. అయిన కూడ నేను ఇప్పటి వరకు జీవించే యున్నాను. నేను ఒక్కడినే క్రైస్తవులను, ఇతర ధర్మాల వారిని దైవ చిహ్నాలతో దోషులుగా ప్రపంచము ముందు నిలబెట్టాను. నేను చేసిన వాగ్దానాలకు భిన్నముగా మరొకరు పూర్తి నిబంధనలతో వాగ్దానములు చేసి తన నిజాయితిని నిరూపించుకోనంత వరకు చివరి కాలంలో మసీహ్ మౌవూద్ రూపంలో అవతరించే సంస్కర్తను నేనే. అల్లాహ్ తాలా కాల చక్రములో ఒకే విధానాన్ని నిర్ణయించెను. ఒక మసీహ్ శరీరమును శిలువ చీల్చి గాయ పర్చగా, చివరి కాలంలో వచ్చు మరొక మసీహ్ వారు ఏకముగా శిలువలనే విరగొట్టును. అనగా దైవ నిదర్శనముల ద్వారా పాం విముక్తికి రక్తం చిందించు సిద్దాంతమును ఈ ప్రపంచము నుండే అంతరింప జేయును.

రెండవ చిహ్నము: సహీ దారుల్ ఖుతినిలో ఉన్న హదీసులో ఇమాం ముహమ్మద్ బాఖిర్ గారు ఈ విధముగా తెల్పిరి: **“ ఇన్న లి మహ్దీన ఆయతయిని లం తకూన ముంజూ ఖలక అస్సమావాతి వల్ అర్జా యున్ కసిఫూల్ ఖమర లి అవ్వలి లైలతిన్ మిన్ రమజాన వ తన్‌కసిఫు శంష ఫిన్నిస్ఫి.”**

అనగా భూమ్యాకాశములు సృష్టించబడినప్పటి నుండి మన మహ్ది కొరకు రెండు సంకేతములు నిర్ణయించ బడినవి. ఏ అవతారుని కొరకు ఈ సంకేతములు ప్రత్యక్షము కాలేదు. వాటిలో ఒకటి ఏమనగా వాగ్దాత మహ్ది కాలంలో చంద్రునికి దాని నిర్ణీత రాత్రులలో మెదటి రాత్రి గ్రహణము సంభవించును. సూర్యునికి దాని నిర్ణీత దినములలో మధ్య దినమున గ్రహణము సంభవించును. ఈ సంకేతములు భూమ్యాకాశములు సృష్టించబడినప్పటి నుండి ఏ అవతారుని కొరకు ప్రత్యక్షము కాలేదు. ఈ సంకేతము మహ్ది కాలములో ప్రత్యక్షమగుట నిర్ణయించబడి యున్నది. నా కాలంలోనే రమజాన్ మాసంలో సూర్య చంద్ర గ్రహణములు సంభవించి దాదాపు 12 సంవత్సరాలు గడిచినవి. హదీసులో ప్రస్తావించినట్లు ఈ గ్రహణము రెండు సార్లు రంజాన్ మాసములో సంభవించినది. మొదటిది ఈ దేశములో , రెండవ సారి అమెరికాలో. ఈ గ్రహణముల సందర్భమున మహ్ది మవూద్ అని ప్రకటించిన వారు భూమండలంపై నేను తప్ప మరెవరు లేకుండెను. ఈ గ్రహణమును తన సంకేతముగా పేర్కొనుచు ఉర్దూ, ఫారసిక, అరబ్బిలో వందలాది కర పత్రములు, పత్రికలు ప్రపంచ వ్యాప్తముగా మరెవ్వరు ప్రచురించలేదు. అందుకే ఈ ఆకాశ సంకేతము నా కొరకు ప్రత్యేకించబడెను. ఇందుకు రెండవ నిదర్శనము ఏమనగా ఈ సంకేతము ప్రతక్షము కాక 12 సం॥ల ముందు అల్లాహ్ తాలా ఈ సంకేతము గురించి వార్త నందించెను ఈ వార్త బరాహీనే అహ్మదియ్యలో ప్రచురితమై సంకేతము వెలవడక ముందే లక్షలాది ప్రజలకు తెలిసిపోయినది.

సమాప్తం

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz